ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

మెదక్ | సంపుటి: 19 | సంచిక : 110 | మంగళవారం 23, డిసెంబర్ 2025 | పేజీలు: 08 | వెల: రూ.1

Circulated By: Hyderabad-Medak-Sangareddy-Nalgonda-Warangal-Nizamabad-Adilabad -Vijayawada-Guntur-Vizag-Kurnool | www.prajaswaramdaily.com

MHR TV

# కాంగ్రెస్ అభివృద్ధి కేసీఆర్ కు కనబడటం లేదా?

**మేము 'హైప్' చేయడం లేదు..**
**నిరుద్యోగుల్లో 'హోప్' క్రియేట్ చేస్తున్నాం**
**అభివృద్ధికి దోహదపడేలా కేసీఆర్ సలహాలివ్వాలి**
**ఓ వైపు ప్రభుత్వ ఉద్యోగాలు, మరోవైపు ప్రైవేటు ఉద్యోగాల కల్పనకు కృషి చేస్తున్నాం**
**చేస్తున్న అభివృద్ధిని కేసీఆర్ ఎందుకు చూడలేకపోతున్నారో అర్థం కావడం లేదు**
**కేసీఆర్ హయాంలోనూ అనేక ఒప్పందాలు జరిగాయి**
**రాష్ట్రానికి పెట్టుబడులు రావడం నిరంతర ప్రక్రియ**



**హైదరాబాద్, (ప్రజా స్వరం):**
తెలంగాణ వేదికగా జరిగిన గ్లోబల్ సమ్మిట్ అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్ర ప్రతిష్టను పెంచిందని, ప్రపంచవ్యాప్తంగా

# హైదరాబాద్ వాసులకు గోల్డెన్ ఛాన్స్..

## ఆస్తి పన్ను బకాయిలపై బంపర్ డిస్కౌంట్.!

**ఆస్తి పన్ను బకాయిలపై జీహెచ్ఎంసీ ఓటీఎస్ పథకం**
**వడ్డీపై ఏకంగా 90 శాతం మాఫీ**
**ప్రైవేట్‌తో పాటు ప్రభుత్వ ఆస్తులకూ వర్తింపు**
**ఆన్‌లైన్, సర్కిల్ కార్యాలయాల్లో చెల్లింపు అవకాశం**




**హైదరాబాద్, (ప్రజా స్వరం):**
భాగ్యనగరవాసులకు జీహెచ్ఎంసీ కమిషనర్ తీపి కబురు అందించారు. దీర్ఘకాలంగా ఆస్తి పన్ను బకాయిలు ఉన్న వారికి ఊరటనిస్తూ 'వన్ టైమ్ సెటిల్మెంట్' (OTS) పథకాన్ని ప్రకటించారు. ఈ స్కీమ్ కింద పాత బకాయిలపై పేరుకుపోయిన వడ్డీలో ఏకంగా ..మిగతా 3లో




# కమిషన్ల కోసం పాలమూరు కు అన్యాయం

**అబద్ధాలకు హద్దు పద్దు ఉంటది**
**ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలి**

**రెండు కిలోమీటర్లు కాల్వ పూర్తి చేస్తే ఏదుల్లా వట్టెం కరివేనకు నీళ్లు**
**ఉద్దండపూర్ 60% పనులు పూర్తి చేశాం**
**కాంగ్రెస్ చారిత్రక తప్పిదం..**
**దివాలా కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం**
**11.60 లక్షల ఎకరాలకు కాదు 11 వేల ఎకరాల కైనా నీరు ఇచ్చారా?**
**మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు**

**హైదరాబాద్, (ప్రజా స్వరం):**
'కేసీఆర్ ప్రజల పక్షాన ప్రశ్నిస్తే.. సీఎం, నీళ్ళ మంత్రికి ఎందుకంత నొప్పి అని... ఎవరి ఒత్తిడితో నీటి వాటాను తగ్గించుకున్నారు.. 45 టీఎంసీలకు.. మంత్రి ఉత్తమ్ స్వయంగా తన దస్తూరితో కేంద్రానికి లేఖ రాశారనిచెప్పారు.. ఉత్తమ్ కుమార్ రెడ్డి.. ఉత్తర కుమార ప్రగల్భాలు పలికారని' మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అనుభవమంతా దోపిడికి, లూటీకి పనికొస్తుందంటూ ధ్వజమెత్తారు. తెలంగాణ భవన్లో సోమవారం మీడియాతో మాట్లాడారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి.. ఇప్పుడైనా ప్రిపేర్ అయ్యి ప్రెస్‌మీట్స్ నిర్వహించాలని ఎద్దేవా చేశారు. నీళ్ళ మంత్రి ఉత్తమ్‌కు సగం సగం నాలెడ్జ్ మాత్రమే ఉందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కెసిఆర్ లేవనెత్తిన అంశాలను నివృత్తి చేయాలి.. లేదంటే సమాధానం చెప్పాలని.. అది చేయకుండా మరుగుజ్జు మనస్తత్వంతో.. సంకుచిత మనస్తత్వంతో ..మిగతా 2లో

# ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

**మాజీ ఉన్నతాధికారుల విచారణ**
**అనుబంధ ఛార్జ్‌షీట్ సన్నాహాలు**
**రివ్యూ కమిటీలో ఉన్న సభ్యుల విచారణ**
**స్టేట్ మెంట్లను రికార్డు చేసిన పోలీసులు**



03

# మంచిర్యాల జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

**ముగ్గురు మహిళలు మృతి, పలువురికి గాయాలు**
**కూలీలు ప్రయాణిస్తున్న బొలేరో వాహనం బోల్తా**
**బొలేరోను వెనుక నుంచి ఢీకొట్టిన లారీ**



03

# సుక్మా జిల్లాలో మావోయిస్టుల స్థావరం ధ్వంసం

150 వ బెటాలియన్ నేతృత్వంలో ఆపరేషన్
ఐఈడీ తయారీకి అవసరమైన సామగ్రి ధ్వంసం
అధునాతన కంటి చికిత్స పరికరాలు లభ్యం




02




# ఘోర తప్పిదాన్ని మళ్లీ సమర్థించుకుంటున్నారు

కాళేశ్వరం దేశంలోనే అతి పెద్ద కుంభకోణం
కృష్ణా జలాల్లో తెలంగాణకు బీఆర్ఎస్ ద్రోహం
పాలమూరురంగారెడ్డిపై హరీశ్ రావుకు సూటి ప్రశ్న
నల్గొండ జిల్లాకు జరిగిన అన్యాయం బట్టబయలు

**హైదరాబాద్, (ప్రజా స్వరం):** తెలంగాణ సాగునీటి ప్రాజెక్టుల విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన చారిత్రక ..మిగతా 3లో

# అరే బిడ్డా కేటీఆర్.. నీకంటే మాకే అనుభవం ఎక్కువ

**కేటీఆర్‌కు అహంకారం ముదిరిందన్న కడియం**
**తాము ఆడవాళ్లమో, మగవాళ్లమో తెలుసుకోవాలంటే స్టేషన్ ఘన్‌పూర్‌కు రావాలని హితవు**
**రేవంత్‌రెడ్డి ఆహ్వానం మేరకే ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నామన్న ఎమ్మెల్యే**



**హైదరాబాద్, (ప్రజా స్వరం):**
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లక్ష్యంగా స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేటీఆర్‌కు అహంకారం ముదిరిందని, మతిస్థిమితం తప్పి మాట్లాడుతున్నారంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఆదివారం జనగామ జిల్లా ..మిగతా 3లో

# బీఆర్ఎస్‌కు తోలు తప్ప కండలేదు..

కుటుంబ రాజకీయాలే ఆ పార్టీ పతనానికి కారణం
పాలమూరురంగారెడ్డిపై కేసీఆర్‌వి పచ్చి అబద్ధాలు
మంత్రి జూపల్లి కృష్ణారావు ధ్వజం




02

# ఉపాధి హామీ పథకంపై బుల్డోజర్

**కొత్త బిల్లుతో కూలీలకు తీవ్ర నష్టం**
**దేశంలోని కోట్లాది మంది పేదలకు విపత్తు**
**ఈ నల్ల చట్టంపై ఉద్యమిస్తాం**
**కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్ పర్సన్ సోనియా గాంధీ**



**న్యూఢిల్లీ, (ప్రజా స్వరం):**
కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంను బలహీనపరుస్తూ మోదీ ప్రభుత్వం తీసుకున్న చర్యలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పథకాన్ని "బుల్డోజర్‌తో ధ్వంసం చేశారు" అంటూ ఆమె మండిపడ్డారు. ఇటీవల పార్లమెంట్‌లో ఆమోదించిన వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్ (గ్రామీణ్) బిల్లు (VBG RAM G Bill, 2025)ను "నల్ల చట్టం" (బ్లాక్ లా)గా అభివర్ణించారు. ఈ బిల్లు ద్వారా MGNREGAను పూర్తిగా రద్దు చేసి, కొత్త చట్టాన్ని అమల్లోకి తెచ్చారని, ఇది గ్రామీణ భారతంలో కోట్లాది మంది పేదలకు విపత్తుగా మారుతుందని ఆమె హెచ్చరించారు.

**సోనియా గాంధీ వ్యాఖ్యలు**
డిసెంబర్ 20, 2025న సోనియా గాంధీ ఒక వీడియో సందేశం విడుదల చేశారు. అందులో ఆమె ఇలా అన్నారు: "20 ఏళ్ల క్రితం డాక్టర్ మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు ..మిగతా 2లో

# కేసీఆర్.. ముందు అసెంబ్లీకి రండి

**తోలు తీస్తా అంటూ డైలాగులు ఎందుకు?**
**ఫామ్ హౌస్ నుంచి బయటకొచ్చి నోటికొచ్చినట్టు మాట్లాడతారా?**
**కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైంది**
**ప్రజాస్వామ్యయుతంగానే పాలన చేస్తోంది**
**కేసీఆర్ పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారు**
**మంత్రి పొన్నం ప్రభాకర్**



**హైదరాబాద్, (ప్రజా స్వరం):**
తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ గాంధీ, బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు (కేసీఆర్)పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. డిసెంబర్ 22న గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన, ప్రధాన ప్రతిపక్ష నేతగా ఉండి అసెంబ్లీ సమావేశాలకు రాకుండా ఫామ్‌హౌస్‌లో కూర్చుని అడ్డగోలుగా మాట్లాడటం సరికాదని ..మిగతా 2లో

# ఉపాధి హామీ పథకంపై బుల్డోజర్

**మొదటిపేజీ తరువాయి**



పార్లమెంట్ ఏకాభిప్రాయంతో MGNREGAను ఆమోదించింది. ఇది పేదలకు చట్టబద్ధమైన ఉపాధి హక్కును కల్పించింది. గ్రామ పంచాయతీలను బలోపేతం చేసింది. మహాత్మా గాంధీ కలలు గన్న గ్రామ స్వరాజ్యానికి ఇది ఒక ఘనమైన అడుగు. "గడిచిన 11 ఏళ్లుగా మోదీ ప్రభుత్వం గ్రామీణ నిరుద్యోగులు, పేదల ప్రయోజనాలను విస్మరించి, MGNREGAను బలహీనపరచేందుకు ప్రయత్నించింది. కోవిడ్ సమయంలో కూడా ఇది పేదలకు జీవనాధారంగా నిలిచింది.""మహాత్మా గాంధీ పేరును తొలగించడమే కాకుండా, పథకం స్వరూపాన్ని, నిర్మాణాన్ని ఏకపక్షంగా మార్చేశారు. ఎలాంటి చర్చ, సంప్రదింపులు, ప్రతిపక్షాన్ని గౌరవించకుండా బుల్డోజర్ నడిపారు." "ఈ చట్టాన్ని బలహీనపరచడం ద్వారా కోట్లాది రైతులు, కూలీలు, భూమిలేని పేదల ప్రయోజనాలపై దాడి చేశారు. దేశ వ్యాప్తంగా లక్షలాది కాంగ్రెస్ కార్యకర్తలు ఈ నల్ల చట్టాన్ని ధిక్కరిస్తారు."

అంతకుముందు డిసెంబర్ 21న ఒక ఆంగ్ల పత్రికలో "ది బుల్డోజర్ డిమాలిషన్ ఆఫ్ MGNREGA" అనే శీర్షికతో వ్యాసం రాశారు. అందులో MGNREGA కేవలం సంక్షేమ పథకం కాదు, గ్రామీణ కుటుంబాలకు జీవనోపాధి భద్రత, గౌరవం కల్పించిన హక్కుల ఆధారిత చట్టమని పేర్కొన్నారు. దీని ధ్వంసం సమష్టి నైతిక వైఫల్యమని, రానున్న తరాలకు ఆర్థిక ప్రభావం పడుతుందని హెచ్చరించారు.

**సోనియా విమర్శలు**

దేశంలో విద్యా హక్కు, అటవీ హక్కులు, భూసేకరణ చట్టం, కనీస మద్దతు ధర వంటి హక్కులు క్రమంగా బలహీనమవుతున్నాయి. జాతీయ ఆహార భద్రత చట్టం తర్వాత లక్ష్యంగా మారే ప్రమాదం ఉంది.

ప్రజల హక్కులను రక్షించేందుకు అందరూ ఐక్యంగా నిలవాలని పిలుపునిచ్చారు.

**కొత్త బిల్లు వివరాలు**

పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో (డిసెంబర్ 2025) ఈ బిల్లు లోక్‌సభ, రాజ్యసభల్లో ఆమోదం పొందింది. డిసెంబర్ 21న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోద ముద్ర వేయడంతో ఇది చట్టంగా మారింది. ఇది 2005 MGNREGAను పూర్తిగా రద్దు చేస్తుంది.

**ప్రధాన మార్పులు:**

ఉపాధి హామీ రోజులు: 100 నుంచి 125కి పెంచారు.

పనుల నిలిపివేత: ప్రతి ఏటా విత్తనాలు, పంటల సీజన్‌లో 60 రోజుల వరకు పనులు నిలిపివేస్తారు (వ్యవసాయ కూలీల కొరత లేకుండా).

పనుల రకాలు: నీటి భద్రత, గ్రామీణ మౌలిక సదుపాయాలు, జీవనోపాధి సంబంధిత మౌలిక సదుపాయాలు, వాతావరణ మార్పుల నివారణ - ఈ నాలుగు రంగాలకే పరిమితం.

నిధుల భాగస్వామ్యం: కేంద్రం 60%, రాష్ట్రాలు 40% (ఈశాన్య, హిమాలయ రాష్ట్రాలకు 90:10).

ప్రణాళిక మరియు పర్యవేక్షణ*: గ్రామ పంచాయతీల ద్వారానే, కానీ PM గతి శక్తి నేషనల్ మాస్టర్ ప్లాన్‌తో అనుసంధానం.

ఇతరాలు: బయోమెట్రిక్, GPS, AI వంటి సాంకేతికతలతో పారదర్శకత పెంచడం.

ప్రభుత్వం దీన్ని "వికసిత్ భారత్ 2047" లక్ష్యాలకు అనుగుణంగా ఆధునికీకరణగా చూపిస్తోంది. కానీ ప్రతిపక్షాలు ఇది హక్కుల ఆధారిత పథకాన్ని బడ్జెట్ పరిమిత చట్రంలోకి మార్చి, రాష్ట్రాలపై భారం మోపిందని విమర్శిస్తున్నాయి. ఈ మార్పులు గ్రామీణ భారత ఆర్థిక వ్యవస్థపై దీర్ఘకాలిక ప్రభావం చూపనున్నాయి. కాంగ్రెస్ దీన్ని జాతీయ స్థాయిలో వ్యతిరేకిస్తూ ఉద్యమం చేపట్టనుంది.

# హైదరాబాద్ వాసులకు గోల్డెన్ ఛాన్స్..

**మొదటిపేజీ తరువాయి**



90 శాతం రాయితీ కల్పిస్తున్నట్లు వెల్లడించారు. చాలా కాలంగా ఆస్తి పన్ను చెల్లించని ఆస్తులపై భారీగా వడ్డీ పేరుకుపోయింది. పన్ను చెల్లింపుదారుల విజ్ఞప్తి మేరకు, 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను ఈ రాయితీని ప్రభుత్వం అమలులోకి తెచ్చింది. ఈ పథకం ప్రకారం.. పన్ను చెల్లింపుదారుడు తన అసలు పన్ను మొత్తాన్నిచెల్లిస్తూ, దానిపై ఉన్న వడ్డీలో కేవలం 10 శాతాన్ని మాత్రమే చెల్లిస్తే సరిపోతుంది. మిగిలిన 90 శాతం వడ్డీని కార్పొరేషన్ పూర్తిగా మాఫీ చేస్తుంది. ఈ వన్ టైమ్ సెటిల్మెంట్ స్కీమ్ కేవలం ప్రైవేట్ వ్యక్తులకు మాత్రమే కాకుండా, ప్రభుత్వ ఆస్తులకు కూడా వర్తిస్తుందని కమిషనర్ స్పష్టం చేశారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయ పరిధితో పాటు, ఇటీవల గ్రేటర్ హైదరాబాద్‌లో కలిసిన మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు మరియు గ్రామ పంచాయతీల పరిధిలోని ఆస్తులన్నింటికీ ఈ రాయితీ వర్తిస్తుంది. పన్ను బకాయిలు ఉన్న యజమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఈ పథకం ద్వారా అటు ప్రజలకు వడ్డీ భారం తగ్గుతుందని, ఇటు జీహెచ్ఎంసీకి భారీగా ఆదాయం సమకూరుతుందని అంచనా వేస్తున్నారు. ఆన్‌లైన్ ద్వారా లేదా సంబంధిత సర్కిల్ కార్యాలయాల్లో పన్ను చెల్లించి ఈ 90% వడ్డీ మాఫీని పొందవచ్చు.

# కమిషన్ల కోసం పాలమూరు కు అన్యాయం

**మొదటిపేజీ తరువాయి**




మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఫ్రస్టేషన్‌లో ఏదేదో మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండేళ్లయింది పింఛన్లు ఎందుకు పెంచలేదు.. మహిళలకు 2500 ఏమైందని కేసీఆర్ అడిగారని.. నిధుల సేకరించడంలో బాగా అనుభవం ఉందన్నారు.. ఇప్పుడు ఏమైంది.. వాటాలకు లూటీలకు దోపిడీలకు మాత్రమే అనుభవం సరిపోయిందా... రైతులను ఎందుకు గోసపెడుతున్నారు యాప్లు, మ్యాపులు ఎందుకంటే సమాధానం లేదన్నారు. రాజకీయాల కోసం ఎందుకు రాష్ట్రం పరువు తీస్తున్నారు అని ప్రభుత్వాన్ని నిలదీశారు. పార్టీ తల్లి.. పార్టీ అధ్యక్షుడు తండ్రి లాంటి వారు మాకు అని స్పష్టం చేశారు. పుట్టుక ఒకదాంట్లో.. చదువు ఒకదాంట్లో.. ఉద్యోగం ఒకదాంట్లో.. రేపు ఎందులో ఉంటావో.. చొక్కాలు మార్చినంత సులువుగా పార్టీ మార్చిన వ్యక్తి రేవంత్ రెడ్డి అని దుయ్యబట్టారు. త్యాగాల చరిత్ర మాది వెన్నుపోటు చరిత్ర మీది అని మండిపడ్డారు. ధాన్యం ఉత్పత్తి చేసి దేశంలోని తెలంగాణ నెంబర్వన్‌గా చేసింది టిఆర్ఎస్ ప్రభుత్వం అని స్పష్టం చేశారు. మల్లన్న సాగర్ రంగనాయక సాగర్ అనంతగిరి కింద పండిన పంటలు కాళేశ్వరం నీళ్లతో కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందే దాన్నే ఉత్పత్తిలో.. డాక్టర్ల ఉత్పత్తిలో తెలంగాణ నెంబర్ వన్ అయింది అన్నారు. 2023లో పాలమూరు డిపిఆర్ వాపస్ వస్తే కేంద్ర విద్యుత్ ప్రాధికార సంస్థ అనుమతి, సెంట్రల్ సాయి మెటీరియల్ రీసెర్చ్ స్టేషన్ అనుమతి, కేంద్ర గిరిజన మంత్రిత్వ శాఖ అనుమతి, కేంద్ర భూగర్భ జల బోర్డు అనుమతి ఎలా సాధించామని ప్రశ్నించారు. 2023 ఏప్రిల్ లో పాలమూరు డిపిఆర్ వాపస్ వస్తే మూడు రోజుల్లోనే మా ప్రభుత్వం జలశక్తి మంత్రికి లేఖ రాసిందని.. కెసిఆర్ జనశక్తి అధికారులతో మాట్లాడారని అక్కడ నుంచి సిడబ్ల్యుసికి అప్రైజల్ కొనసాగించమని ఆదేశాలు ఇప్పించామన్నారు. సీఏసీ సిఫారసు సహ ఏడు అనుమతులు సాధించామని ఇది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. 2024 డిసెంబర్ 19న డిపిఆర్ వాపసు లేఖ రాస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉన్నదని కేసీఆర్ నిలదీశారని.. రెండేళ్లలో ఒక్క అనుమతి కూడా ఎందుకు తేలేదని నిలదీశారు. ఇది కాకుండా 45 టిఎంసిలు చాలు అంటూ ఢిల్లీకి ఉత్తంకుమార్ లేఖ రాశాడని.. సిగ్గు లేకుండా మేము రాయలేదంటున్నారని మండిపడ్డారు. 45 టీఎంసీలతో ఎవరికి అన్యాయం చేస్తావు పాలమూరు కా? రంగారెడ్డికా? నల్గొండ కా?.. ఎవరి డైరెక్షన్.. చంద్రబాబు డైరెక్షన దానికి సమాధానం చెప్పకుండా చిల్లర వాగుడు ఎందుకు అని నిలదీశారు. 45 టీఎంసీలు చాలు అని ఉత్తమ్ లెటర్ రాసి ఇప్పుడు సిగ్గు లేకుండా మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. పాలమూరు 90 శాతం పనులు పూర్తి చేసింది వాస్తవమని.. మీరు రెండేళ్లలో ఏం చేశారని నిలదీశారు. నార్లపూర్ 90 శాతం పూర్తి చేసి డిసెంబర్ 2023 లో రెండు టీఎంసీల నీటిని నింపేమని.. ప్రస్తుత జలాశయంలో నాలుగు టీఎంసీల నీరు ఉంది అన్నారు. ఏదుల, వట్టెం, కరివేన, ఉద్దండపూర్ పనులు దాదాపు పూర్తి చేశామని.. కేవలం రెండు కిలోమీటర్లు తవ్వితే నీళ్లు నిండుతాయని తెలిపారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ఉండి ఉంటే కొడంగల్, నారాయణపేట రైతుల కాళ్లు కృష్ణ లీలతో కడిగే వాళ్ళమన్నారు. టిఆర్ఎస్ పదేళ్లలో 2014 నుంచి 2023 వరకు 17 లక్షల 24 వేల ఎకరాల కొత్త ఆయకట్టు, 31 లక్షల 50 వేల ఎకరాల స్థిరీకరణ చేశామని.. మొత్తం 48 లక్షల 74 వేల ఎకరాలకు నీళ్లు ఇచ్చింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 202425లో ఆ ఏడాదికి 6.55 లక్షల ఎకరాలను సాగులోకి తెస్తామని.. 202526 బడ్జెట్లో 5 లక్షల ఎకరాలను ఐ పీ క్రియేట్ చేస్తామని.. చెప్పారని ఈ రెండేళ్లలో 11.60 లక్షల ఎకరాలను సాగులోకి తెచ్చారా.. ఎక్కడ నీళ్లు ఇచ్చారు చెప్పాలని సవాల్ చేశారు. అసెంబ్లీ సాక్షిగా తప్పు చెప్పానని ముక్కు నేలకు రాసి తెలంగాణ సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రెండేళ్లలో ఒక ప్రాజెక్టు కట్టింది లేదు ఒక చెక్ డాం పూర్తి చేసింది లేదన్నారు. కృష్ణా నీళ్లను తాకట్టు పెట్టిందే కాంగ్రెస్ పార్టీ అని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ అజ్ఞానంతో తెలంగాణ రాష్ట్రం ఎక్కువగా రావలసిన నీటి వాటాను కోల్పోయే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కుడి కాలం నుంచి ఏపీ ప్రభుత్వం రోజు పదివేల క్యూసెక్కులన్నీ తరలించకపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కృష్ణా జలాల్లో ఏపీ తాత్కాలిక వాటా 512 టిఎంసిలు అని కానీ 650 కి పైగా నీళ్లు ఏపీ తరలించకపోతుంటే నోరు తెగలద అని మండిపడ్డారు. తెలంగాణ నీటి ప్రయోజనాలు పట్టని కాంగ్రెస్ ప్రజల పాలిట పెన్ని శాపంగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కల్వకుర్తి, బీమా, నెట్టెంపాడు , కోయిల సాగర్, ప్రాజెక్టులను నాడు కాంగ్రెస్ ఎందుకు పూర్తి చేయలేదు చెప్పాలని డిమాండ్ చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ నాలుగు ప్రాజెక్టుల కింద ఆరున్నర లక్షల ఎకరాలను సాగులోకి తెచ్చామని.. మొత్తంగా పాలమూరులో పది లక్షల ఎకరాల్లో నీరు పారించామని వెల్లడించారు. ఎస్ ఎల్ బి సి ని పావు కిలోమీటర్ తవ్వకుండానే కుప్ప కూల్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కమిషన్ల కోసమే పాలమూరుకు అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వ తీరును ఎండగడతామని స్పష్టం చేశారు. కృష్ణా నదిలో 28.49 టీఎంసీలు అతి తక్కువ వినియోగం వినియోగం చేసింది రేవంత్ రెడ్డి పాలన లోనే మండిపడ్డారు. రాష్ట్ర ప్రజలతో ఆటలాడుతూ.. రాష్ట్ర ప్రయోజనాల దెబ్బతిస్తున్నారని మండిపడ్డారు. టన్నెల్ తో సహా ఎస్ ఎల్ బి సి ప్రాజెక్టులో భాగమైన డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, పెండ్లిపాక రిజర్వాయర్ భూసేకరణ పునరావాసం కోసం టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన మొత్తం ఖర్చు 3892కోట్లు అని హరీష్‌రావు స్పష్టం చేశారు. కాంగ్రెస్ చారిత్రక తప్పిదం..దివాలా కోరు కాంగ్రెస్ ప్రభుత్వం అని మండిపడ్డారు.

## అరే బిడ్డా కేటీఆర్.. నీకంటే మాకే
# అనుభవం ఎక్కువ

**మొదటిపేజీ తరువాయి**



స్టేషన్ ఘన్‌పూర్ మండల కేంద్రంలో ఇటీవల గెలుపొందిన సర్పంచులు, వార్డు సభ్యుల సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ గతంలో చేసిన విమర్శలపై కడియం తీవ్రంగా స్పందించారు. తనను, పోచారం శ్రీనివాస్ రెడ్డిని ఉద్దేశించి కేటీఆర్ వాడిన పదజాలంపై కడియం తీవ్రంగా స్పందించారు. "మేము ఆడవాళ్లమో, మగవాళ్లమో తెలుసుకోవాలంటే స్టేషన్ ఘన్‌పూర్‌కు వచ్చి చూడు బిడ్డా.. ఇక్కడ 143 సర్పంచ్ స్థానాల్లో 100 మందిని గెలిపించుకున్నాం. మీ నాయన కేసీఆర్ కంటే నేను, పోచారం వయసులో రెండేళ్లు పెద్దవారం. నీకంటే మాకు రాజకీయ అనుభవం ఎక్కువ. మీ నాయన పదేళ్లు సీఎం చేస్తే.. నేను 14 ఏళ్లు మంత్రిగా పనిచేశా. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, ఒక్కసారి ఎంపీగా, రెండుసార్లు ఎమ్మెల్సీగా బాధ్యతలు నిర్వర్తించా. అరే బిడ్డా.. గుర్తుంచుకో, నీకంటే మాకే ఎక్కువ రాజ్యాంగ బద్ధమైన అనుభవం ఉంది" అని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వానం మేరకే తాము ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నామని కడియం శ్రీహరి స్పష్టం చేశారు. "గత రెండేళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వంతో కలిసి నడుస్తున్నందునే నియోజకవర్గానికి రూ.1400 కోట్ల నిధులు వచ్చాయి. బీఆర్ఎస్ హయాంలో 36 మంది ఎమ్మెల్యేలు పార్టీ మారారు.. అప్పుడు ఎవరైనా అనర్హతకు గురయ్యారా?" అని ప్రశ్నించారు. కేవలం నియోజకవర్గ ప్రయోజనాల కోసమే తాము ఈ నిర్ణయం తీసుకున్నామని వివరించారు. మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యపై కూడా కడియం సెటైర్లు వేశారు. అభివృద్ధిని విస్మరించడం వల్లే ప్రజలు రాజయ్యకు రాజకీయ సమాధి కట్టారని ఎద్దేవా చేశారు. ఇక కొంతమంది బీఆర్ఎస్ నాయకులు ఇప్పటికీ తన ఫోటోలను ఫ్లెక్సీలలో వాడుకుంటున్నారని, తన ముఖం చూస్తేనే ఓట్లు పడతాయని వారికి అర్థమైందని చురకలు అంటించారు.

# కేసీఆర్.. ముందు అసెంబ్లీకి రండి

**మొదటిపేజీ తరువాయి**



ధ్వజమెత్తారు. తమ ప్రభుత్వం ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికై ప్రజాస్వామ్య యుతంగా మాట్లాడుతోందని చెప్పారు. కేసీఆర్ పచ్చి అబద్ధాలు చెబుతున్నారని ఫైర్ అయ్యారు.

పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, "రెండేళ్ల తర్వాత ఫామ్‌హౌస్ నుంచి బయటకు వచ్చి ఏది పడితే అది మాట్లాడతామంటే ఊరుకోము. మేము ప్రజల చేత ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన వాళ్లం. ప్రధాన ప్రతిపక్ష నేతగా గౌరవం ఇస్తూ శాసనసభకు రమ్మని పిలుస్తున్నాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా అదే చెప్పారు. అసెంబ్లీ స్పీకర్ కూడా పెద్దాయనకు ఏ మాత్రం గౌరవం తగ్గకుండా సభను నడుపుతామని హామీ ఇచ్చారు. శాసనసభలో చర్చ జరిగితే రాష్ట్రానికి ఎవరు ఏం చేశారో ప్రజలే తేల్చేస్తారు" అని అన్నారు.

అయితే, కేసీఆర్ ఇటీవల చేసిన వ్యాఖ్యలపై మంత్రి పొన్నం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "రాష్ట్రాన్ని అన్ని విధాలుగా భ్రష్టు పట్టించి, మళ్లీ 'మా తోలు తీస్తామ'ని బెదిరించడం పద్ధతి కాదు. అడ్డగోలుగా మాట్లాడితే చూస్తూ ఊరుకోబోము. మీ తోలు తీస్తామంటే ఇక్కడ ఎవరూ చూస్తూ ఊరుకోరు" అని హెచ్చరికలు జారీ చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రం పట్ల, ప్రజల పట్ల పూర్తి బాధ్యతతో వ్యవహరిస్తోందని పొన్నం స్పష్టం చేశారు. "రాష్ట్రం ఆర్థికంగా బలహీనంగా ఉన్న అన్ని శాఖలపై ముఖ్యమంత్రి, మంత్రులు ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తున్నారు. అన్ని సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నాం. సంక్షేమ హాస్టళ్లకు కిరాయిలు కట్టకపోతే తాళాలు వేసే పరిస్థితి నుంచి, పాత మెస్ బకాయిలు చెల్లించకుండా వచ్చాం. ఇప్పుడు అన్నీ సక్రమంగా చెల్లిస్తున్నాం" అని చెప్పారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన ప్రాజెక్టులపై చురకలంటించారు పొన్నం. "బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు ఏమైందో ప్రజలంతా చూశారు. కుర్చీ వేసుకుని కట్టిస్తానని చెప్పిన గౌరవెల్లి ప్రాజెక్టు ఏమైందో అందరికీ తెలుసు" అని విమర్శించారు.

మొత్తంగా, కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి చర్చలో పాల్గొనాలని, బయట అడ్డగోలు వ్యాఖ్యలు చేయడం మానాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఈ వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి.

# బీఆర్ఎస్‌కు తోలు తప్ప కండలేదు..

- కుటుంబ రాజకీయాలే ఆ పార్టీ పతనానికి కారణం
- పాలమూరు-రంగారెడ్డిపై కేసీఆర్‌వి పచ్చి అబద్ధాలు
- మంత్రి జూపల్లి కృష్ణారావు ధ్వజం

**హైదరాబాద్, (ప్రజా స్వరం):**




పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన కేసీఆర్ సర్కారుదే 'దద్దమ్మ ప్రభుత్వం' అని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఘాటుగా విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ ఉనికి కోల్పోతోందని, కండ కరిగిపోయి కేవలం తోలు మాత్రమే మిగిలిందని గ్రహించే.. తన రాజకీయ మనుగడ కోసం కేసీఆర్ ఇప్పుడు బయటకు వస్తున్నారని ఎద్దేవా చేశారు. సోమవారం గాంధీ భవన్‌లో మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరిలతో కలిసి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు.బీఆర్ఎస్ పతనానికి కేసీఆర్ కుటుంబ రాజకీయాలే ప్రధాన కారణమని జూపల్లి ఆరోపించారు. "కొడుకు, అల్లుడు వ్యవహారశైలి వల్లే ప్రజల్లో ఆదరణ తగ్గిందని కేసీఆర్‌కు ఆలస్యంగా అర్థమైందన్నారు. అందుకే పార్టీని కాపాడుకోవడానికి ఇప్పుడు ప్రజల ముందుకు వస్తున్నారని వివరించారు. సర్పంచ్ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ కలిసి పనిచేసినా ప్రజలు వారికి మూడింట ఒక వంతు సీట్లు కూడా ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ రెండేళ్ల పాలనపై ప్రజలు ఇప్పటికే స్పష్టమైన తీర్పు ఇచ్చారన్నారు. బలహీనమైన, రోజురోజుకూ దిగజారుతున్న పార్టీని కాపాడుకోవడానికి కేసీఆర్ ఫామ్ హౌస్‌ను వదిలి బయటకు వచ్చారన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును కుర్చీ వేసుకుని కట్టిస్తామని చెప్పిన కేసీఆర్ పదేళ్లు పాలించి ఎందుకు పూర్తి చేయలేదని జూపల్లి ప్రశ్నించారు. రూ.8 లక్షల కోట్లు అప్పులు చేసినా కేసీఆర్ ఎకరా నీళ్లు ఇవ్వలేదని విమర్శించారు. పాలమూరురంగారెడ్డిని సుప్రీం కోర్టులో తాగునీటి ప్రాజెక్టు అని కేసు వేసిన కేసీఆర్ ఇప్పుడు సాగునీటి ప్రాజెక్టు అని అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. 299 టీఎంసీలు చాలు అని నాడు కేసీఆర్ ఎలా సంతకం పెట్టారని నిలదీశారు. పాలమూరు ప్రాజెక్టు డీపీఆర్ తిరస్కరించినట్లు కేసీఆర్ అసత్య ప్రచారాన్ని చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. గత కాంగ్రెస్ పాలనలోనే జూరాల నుంచి 70 టీఎంసీలకు మంజూరైందన్నారు.

# సుక్మా జిల్లాలో మావోయిస్టుల స్థావరం ధ్వంసం

- 150 వ బెటాలియన్ నేతృత్వంలో ఆపరేషన్
- ఐఈడీ తయారీకి అవసరమైన సామగ్రి ధ్వంసం
- అధునాతన కంటి చికిత్స పరికరాలు లభ్యం

**హైదరాబాద్, (ప్రజా స్వరం):**




ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బస్తర్ డివిజన్‌కు చెందిన సుక్మా జిల్లా దీర్ఘకాలంగా మావోయిస్టుల (నక్సలైట్లు) ప్రభావం ఎక్కువగా ఉన్న ప్రాంతం. ఈ జిల్లా గతంలో అనేక ఘర్షణలు, దాడులకు వేదికగా మారింది. అయితే, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన నక్సల్ వ్యతిరేక ఆపరేషన్లు ఫలితాలు ఇస్తున్నాయి. తాజాగా, సుక్మా అడవుల్లో సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్పీఎఫ్) 150వ బెటాలియన్ నేతృత్వంలో నిర్వహించిన ఆపరేషన్‌లో మావోయిస్టుల ఒక ముఖ్య స్థావరాన్ని భద్రతా బలగాలు గుర్తించి ధ్వంసం చేశాయి.

ఈ ఆపరేషన్ సుక్మా జిల్లా గాఢమైన అడవుల్లో జరిగింది. నిఘా సమాచారం ఆధారంగా చేపట్టిన శోధనల్లో మావోయిస్టులు ఏర్పాటు చేసుకున్న తాత్కాలిక స్థావరాన్ని బలగాలు ఛేదించాయి. ఈ స్థావరం నుంచి పెద్ద మొత్తంలో వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. వీటిలో వైద్య పరీక్షా సాధనాలు ప్రధానంగా ఉన్నాయి - కంటి పరీక్షలకు ఉపయోగించే అధునాతన యంత్రాలు ఉన్నాయి. ముఖ్యంగా ఐఓఎల్ మాస్టర్ ఆప్టోమీటర్, కంటి పరీక్ష లెన్స్ కిట్‌లు, ఇతర వైద్య పరికరాలు స్వాధీనమయ్యాయి. ఇవి మావోయిస్టులు తమ క్యాడర్‌లకు మరియు స్థానిక గిరిజనులకు వైద్య సేవలు అందించడానికి ఉపయోగిస్తున్నట్లు తెలుస్తోంది. ఇలాంటి అధునాతన కంటి చికిత్సా పరికరాలు నక్సల్ స్థావరాల్లో దొరకడం అరుదైన సంఘటన.

అదనంగా, టిన్ ప్లేట్లు, ఐఈడీ (ఇంప్రూవ్డ్ ఎక్స్‌ప్లోసివ్ డివైస్)** తయారీకి అవసరమైన సామగ్రి, తుపాకులు, ఇనుము కటింగ్ యంత్రాలు, ఫోల్డబుల్ అల్యూమినియం స్ట్రక్చర్లు వంటి ఇతర వస్తువులు కూడా స్వాధీనమయ్యాయి. ఈ వస్తువులు మావోయిస్టులు తమ ఆయుధ తయారీ మరియు దాడులకు ఉపయోగించే అవకాశం ఉంది.

ఈ ఆపరేషన్‌లో భద్రతా బలగాలకు ఎలాంటి నష్టం జరగలేదు. సీఆర్పీఎఫ్ 150వ బెటాలియన్ ఈ ప్రాంతంలో గత కొంతకాలంగా ఫార్వార్డ్ ఆపరేటింగ్ బేస్‌లు (FOB) ఏర్పాటు చేసి, నక్సల్ కార్యకలాపాలను అడ్డుకుంటోంది. ఈ విజయం ఛత్తీస్‌గఢ్‌లో నక్సలిజం నిర్మూలన దిశగా మరో ముందడుగుగా పరిగణించవచ్చు. 2025 సంవత్సరంలో ఇప్పటివరకు రాష్ట్రంలో భద్రతా బలగాలు డజన్ల కొద్దీ మావోయిస్టులను నిర్మూలించడం, స్థావరాలు ధ్వంసం చేయడం, అనేక మంది సరెండర్ చేసుకోవడం వంటి సంఘటనలు జరిగాయి.

సుక్మా జిల్లాలో ఇటీవల కొత్త సీఆర్పీఎఫ్ క్యాంపులు ఏర్పాటు కావడం, సివిక్ యాక్షన్ ప్రోగ్రామ్‌ల ద్వారా స్థానికులకు అభివృద్ధి కార్యక్రమాలు అందడం వల్ల నక్సల్ ప్రభావం గణనీయంగా తగ్గుతోంది. ఈ నేపథ్యంలో ఈ స్థావరం ధ్వంసం మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బగా మారింది. భద్రతా బలగాలు మరిన్ని ఆపరేషన్లు చేపడుతూ ప్రాంతాన్ని నక్సల్ ముక్తం చేయడానికి కృషి చేస్తున్నాయి.

# ఘోర తప్పిదాన్ని మళ్లీ సమర్థించుకుంటున్నారు

మొదటిపేజీ తరువాయి



తప్పిదాలపై రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నిప్పులు చెరిగారు. సోమవారం జరిగిన మీడియా చిట్ చాట్‌లో ఆయన మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టు వైఫల్యం నుండి కృష్ణా జలాల పంపకాల వరకు బీఆర్ఎస్ నేతలు అనుసరించిన విధానాలు తెలంగాణ ప్రయోజనాలకు గొడ్డలిపెట్టుగా మారాయని ధ్వజమెత్తారు.

బీఆర్ఎస్ నేతలు కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు వారి హయాంలోనే కూలిపోయిందని, అటువంటి ఘోర తప్పిదాన్ని సమర్థించుకోవడం సిగ్గుచేటని ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. రూ. 1.80 లక్షల కోట్లు అప్పు తెచ్చి నిర్మించిన ప్రాజెక్టు నిరుపయోగం కావడం బీఆర్ఎస్ ఘనతేనని, ఈ ప్రాజెక్టు దేశంలోనే అతిపెద్ద కుంభకోణమని కాగ్ కూడా పేర్కొందని ఆయన గుర్తుచేశారు. ఐదేళ్లలో ఈ ప్రాజెక్టు ద్వారా వినియోగించుకుంది కేవలం 70 నుండి 80 టీఎంసీల నీరు మాత్రమేనని, కేవలం కమిషన్ల కోసమే ప్రాజెక్టు డిజైన్ మార్చారని ఆరోపించారు.

కృష్ణా నదీ జలాల పంపిణీ విషయంలో కేసీఆర్, హరీశ్ రావు తెలంగాణకు తీరని అన్యాయం చేశారని మంత్రి విమర్శించారు. 2020లో కృష్ణా బోర్డు సమావేశంలో తెలంగాణకు 33 శాతం నీరు సరిపోతుందని బీఆర్ఎస్ నేతలు రాసివ్వడం వల్లే ఇవాళ ట్రిబ్యునల్ ముందు ఏపీ బలమైన వాదన వినిపిస్తోందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతే తెలంగాణకు 71 శాతం వాటా కావాలని కేంద్రానికి, ట్రిబ్యునల్‌కు స్పష్టంగా తెలియజేశామని ఆయన వెల్లడించారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం విషయంలో కూడా ఏపీతో కుమ్మక్కై, అపెక్స్ కౌన్సిల్ సమావేశాన్ని వాయిదా వేయించుకుని తెలంగాణకు ద్రోహం చేశారని మండిపడ్డారు.

పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టును పదేళ్లు అధికారంలో ఉండి ఎందుకు పూర్తి చేయలేదని హరీశ్ రావును మంత్రి నిలదీశారు. కనీసం కాలువల తవ్వకం కూడా చేపట్టకుండా, ఒక్క ఎకరానికి కూడా నీరు ఇవ్వకుండా 90 శాతం పనులు పూర్తయ్యాయని అబద్ధాలు చెబుతున్నారని ధ్వజమెత్తారు. "కాల్వలు తవ్వకుండా బకెట్లతో నీరు ఇవ్వాలనుకున్నారా?" అని ఆయన ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పెట్టిన రూ. 5000 కోట్ల పెండింగ్ బిల్లులను కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతే చెల్లించామని తెలిపారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై కక్షతోనే బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టును పక్కన పెట్టారని, ఎస్సెల్బీసీ, డిండి వంటి ప్రాజెక్టులను పూర్తి చేయకుండా నల్గొండ జిల్లాకు బీఆర్ఎస్ అన్యాయం చేసిందని ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో డిండి ప్రాజెక్టుకు రూ. 1800 కోట్లు మంజూరు చేశామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసే బాధ్యతను తమ ప్రభుత్వం తీసుకుంటుందని, బీఆర్ఎస్ నేతలు చేసిన అప్పులకు నెలకు రూ. 16 వేల కోట్లు వడ్డీ కట్టాల్సి రావడం దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలు సాగునీటి ప్రాజెక్టుల గురించి మాట్లాడే ముందు తెలంగాణ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని, అక్రమంగా సంపాదించిన సొమ్మును జేబుల్లో నింపుకున్నారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.

## గాంధీ లో టీఎన్జీవో ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ సెలబ్రేషన్స్...

**సికింద్రాబాద్, డిసెంబర్ 22 (ప్రజా స్వరం) :**

సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రిలో సోమవారం టీఎన్జీవో గాంధీయూనిట్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. ఆసుపత్రిలోని మినిస్టిరియల్ విభాగంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎన్.వాణి, అసిస్టెంట్ డైరెక్టర్ ఫ్లోరెన్స్ మెర్లిన్ లు కేకు కట్ చేసి, అందరికి ముందస్తు క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్బంగా సిబ్బంది యేసుప్రభువు త్యాగాన్ని, దయాగుణాన్ని కీర్తిస్తూ గీతాలు ఆలపించారు. ఈకార్యక్రమంలో ఆర్ఎంవో వన్ డా.శేషాద్రి,డిప్యూటీ సూపరింటెండెంట్ డా.సునీల్, ఏవో పద్మిణి ప్రియదర్శిని, ఆఫీస్ సూపరింటెండెంట్ శోభా, సూర్యం, హైదరాబాద్ జిల్లా టీజీవో ప్రెసిడెంట్ కృష్ణయాదవ్, గాంధీ యూనిట్ ప్రెసిడెంట్ రవీందర్ మంచాల,టీఎన్జీవో ప్రెసిడెంట్ గంట ప్రభాకర్ యాదవ్,సెక్రటరీ ప్రసన్నానంద్,నాయకులు శ్రవణ్ కుమార్, జనార్ధన్,ఖలీమ్,మక్సూద్,సరళ,విజయలక్ష్మి,అశ్రఫ్ నజీరా,డి.సత్యనారాయణ,పి.శ్రీనివాస్,బ్రహ్మం,గోపాల్,శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.




## మాజీ సర్పంచ్ ను పరామర్శించిన ఉల్లెంగల ఏకానందం

**చేర్యాల, డిసెంబర్ 22 (ప్రజా స్వరం)**

చేర్యాల మండలం కాశగుడిశెలు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ షేక్ సమీర్ తండ్రి మరణించిన విషయం తెలుసుకున్న బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు ఉల్లెంగల ఏకానందం వారి కుటుంబాన్ని పరామర్శించి 10,000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు.. సమీర్ కి ఆయన కుటుంబానికి ధైర్యం చెప్పారు ఉల్లెంగల ఏకానందం..ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ఏకానందం కి కృతజ్ఞతలు తెలిపారు.. కార్యక్రమంలో పోరండ్ల వెంకటేశ్వర్లు, తాటికొండ వేణు, కాశగుడిశెల గ్రామ ప్రజలు పాల్గొన్నారు



# కాంగ్రెస్ అభివృద్ధి కేసీఆర్ కు కనబడటం లేదా?

మొదటిపేజీ తరువాయి

ఉన్న పారిశ్రామికవేత్తలు ఇప్పుడు తెలంగాణ వైపు ఆసక్తిగా చూస్తున్నారని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. సమ్మిట్ విజయంపై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. రాష్ట్రానికి పెట్టుబడులు, నిరుద్యోగులకు ఉద్యోగాలు రావడం కేసీఆర్‌కు ఇష్టం లేనట్లు ఆయన మాటలు ఉన్నాయని మంత్రి మండిపడ్డారు.

ఈ సమ్మిట్ ద్వారా 5 లక్షల కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడులకు సంబంధించి ఎంఓయూలు (MOU) జరిగాయని, వీటిని కేసీఆర్ చాలా తేలికగా మాట్లాడటం తగదని శ్రీధర్ బాబు అన్నారు. "కేసీఆర్ హయాంలోనూ అనేక ఒప్పందాలు జరిగాయి, కానీ అన్నీ కార్యరూపం దాల్చలేదు. మేము వాటి గురించి ఎప్పుడూ రచ్చ చేయలేదు. ఇప్పుడు మేము కుదుర్చుకున్న ప్రతి ఒప్పందాన్ని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లేందుకు పక్కాగా ఫాలోఅప్ చేస్తున్నాం" అని స్పష్టం చేశారు. ఈ పెట్టుబడుల ద్వారా 1.40 లక్షల మందికి ప్రత్యక్షంగా, మరో 2 లక్షల మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

హైదరాబాద్ త్వరలోనే ప్రపంచానికే 'జీసీసీ క్యాపిటల్' కాబోతోందని మంత్రి ప్రకటించారు. గడిచిన ఏడాది కాలంలోనే 75 అంతర్జాతీయ స్థాయి గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లను రాష్ట్రానికి తీసుకువచ్చామని వెల్లడించారు. ఐటీ, ఏరోస్పేస్, వ్యాక్సిన్ తయారీ రంగాల్లో తెలంగాణ అగ్రగామిగా ఉందని, ప్రపంచానికి అవసరమైన మూడు వంతుల వ్యాక్సిన్లు ఇక్కడి నుంచే ఎగుమతి అవుతున్నాయని గుర్తుచేశారు. వ్యాపార సంస్కరణల (BRAP) అమలులో కేంద్ర ప్రభుత్వం నుంచి తెలంగాణ అవార్డు అందుకోవడం మా ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని పేర్కొన్నారు.

వరంగల్ టెక్స్‌టైల్ పార్క్ బీఆర్ఎస్ పేటెంట్ అని చెప్పుకోవడంపై మంత్రి స్పందిస్తూ.. "రక్షణ రంగంలో DRDO, DRDL, అలాగే ఐటీ , మ్యానిఫ్యాక్చరింగ్ రంగాలకు పునాది వేసింది కాంగ్రెస్ పార్టీయే. కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ పనులు అసంపూర్తిగా ఉంటే, సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా సందర్శించి నిధులు కేటాయించి పనులు పూర్తి చేయించారు. పీఎం మిత్ర పథకం కింద కేంద్రం నుండి 30 కోట్ల నిధులు తెచ్చింది మేమే" అని వివరించారు.



బీఆర్ఎస్ నేతలను ఉద్దేశించి మంత్రి ఘాటు వ్యాఖ్యలు చేస్తూ.. "మీరు హైప్ (Hype) లో ఉన్నారు.. మేము ప్రజల్లో హోప్ (Hope - నమ్మకం) క్రియేట్ చేస్తున్నాం" అన్నారు. గత ప్రభుత్వంలో ఉన్న 'గేట్ పాస్' కల్చర్‌ను రద్దు చేశామని, అందరినీ కలుపుకుని పారిశ్రామికాభివృద్ధికి కృషి చేస్తున్నామని చెప్పారు. కేవలం పరిశ్రమలు తేవడమే కాకుండా, స్థానిక యువతకు ఉపాధి దక్కేలా ఐటీఐ (ITI) లను ఏటీసీ (ATC)లుగా మార్చామని మంత్రి తెలిపారు. ఎంఎస్ఎంఈ (MSME)ల కోసం కొత్త పాలసీని తీసుకువచ్చామని, పారిశ్రామికవేత్తల్లో నమ్మకాన్ని నింపుతూ కక్షసాధింపులు లేని పాలనను అందిస్తున్నామని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. రాబోయే మూడేళ్లలో మరిన్ని భారీ పెట్టుబడులను ఆకర్షించి తెలంగాణను దేశంలోనే నంబర్ వన్ పారిశ్రామిక రాష్ట్రంగా నిలబెడతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# మంచిర్యాల జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

- **ముగ్గురు మహిళలు మృతి, పలువురికి గాయాలు**
- **కూలీలు ప్రయాణిస్తున్న బొలేరో వాహనం బోల్తా**
- **బొలేరును వెనుక నుంచి ఢీకొట్టిన లారీ**

**మంచిర్యాల, (ప్రజా స్వరం):**

తెలంగాణలోని మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం ఇందారం ఎక్స్‌రోడ్ సమీపంలో జాతీయ రహదారిపై డిసెంబర్ 22, 2025 సోమవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మహారాష్ట్రలోని చంద్రపూర్ ప్రాంతానికి చెందిన సుమారు 2223 మంది వ్యవసాయ కూలీలు (చాలామంది మహిళలు) బొలెరో వాహనంలో కరీంనగర్ జిల్లా సుల్తానాబాద్ ప్రాంతానికి వరి నాట్లు వేసే పని నిమిత్తం వెళుతున్నారు.

తెల్లవారుజామున సుమారు 3 గంటల ప్రాంతంలో బొలెరో డ్రైవర్ కాలకృత్యాల కోసం వాహనాన్ని రోడ్డు ప్రక్కన ఆపినట్లు సమాచారం. ఈ క్రమంలో వెనుక నుంచి వేగంగా వచ్చిన లారీ బొలెరోను బలంగా ఢీకొట్టింది. ఢీకొట్టడం ఎంత బలంగా జరిగిందంటే, బొలెరో వాహనం తీవ్రంగా దెబ్బతిని, ప్రయాణికులు గాయపడ్డారు.

ఈ దారుణ ప్రమాదంలో ముగ్గురు మహిళలు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరు చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారని కొన్ని నివేదికలు పేర్కొన్నాయి, కానీ మొత్తం ముగ్గురు మృతులుగా నమోదయింది. గాయపడిన 11 నుంచి 15 మంది కూలీలను తక్షణమే మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి ఖచ్చితమైన కారణాలు దర్యాప్తులో వెల్లడవుతాయి, అయితే తెల్లవారుజామున సమయంలో రోడ్డు ప్రక్కన ఆపిన వాహనాన్ని లారీ గుర్తించకపోవడమే ప్రధాన కారణంగా అనుమానిస్తున్నారు. ఈ ప్రమాదం మరోసారి రోడ్డు భద్రతపై ప్రశ్నలు లేవనెత్తింది. రాత్రి పూట వాహనాలను రోడ్డు ప్రక్కన ఆపేటప్పుడు హెచ్చరిక లైట్లు వేయడం, రిఫ్లెక్టర్లు ఉపయోగించడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.



# ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

- **మాజీ ఉన్నతాధికారుల విచారణ**
- **అనుబంధ ఛార్జ్‌షీట్ సన్నాహాలు**
- **రివ్యూ కమిటీలో ఉన్న సభ్యుల విచారణ**
- **స్టేట్ మెంట్లను రికార్డు చేసిన పోలీసులు**



**హైదరాబాద్, (ప్రజా స్వరం):**

తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న అక్రమ ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్) మాజీ ఉన్నతాధికారులను మరోసారి విచారించి, వారి స్టేట్‌మెంట్లను రికార్డు చేసింది. ఈ కేసులో ప్రధాన నిందితుడైన మాజీ స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబీ) చీఫ్ టి. ప్రభాకర్ రావు కస్టడీలో ఉన్న నేపథ్యంలో ఈ విచారణలు జరిగాయి.

**రివ్యూ కమిటీ సభ్యుల విచారణ**

ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలు ఉన్న సమయంలో (బీఆర్ఎస్ ప్రభుత్వ హయాం) ఇంటెలిజెన్స్ రివ్యూ కమిటీలో సభ్యులుగా ఉన్న మాజీ చీఫ్ సెక్రటరీ (సీఎస్) సోమేశ్ కుమార్, మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ ఐపీఎస్ అధికారి నవీన్ చంద్, జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ (జీఏడీ) సెక్రటరీలను సిట్ మరోసారి పిలిచి విచారించింది. వీరి స్టేట్‌మెంట్లను రికార్డు చేసింది. ఈ రివ్యూ కమిటీ ఫోన్ ట్యాపింగ్‌లకు అనుమతులు ఇచ్చిందా లేదా అనే అంశంపై స్పష్టత కోసం ఈ విచారణ జరిగినట్టు తెలుస్తోంది.

**నవీన్ చంద్‌తో ప్రభాకర్ రావును ఎదురుపడ్డి విచారణ**

ప్రత్యేకంగా మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ నవీన్ చంద్ (20162020 మధ్య ఇంటెలిజెన్స్ చీఫ్‌గా పని చేశారు)కు నోటీసులు జారీ చేసి సిట్ విచారించింది. ప్రభాకర్ రావు నవీన్ చంద్ అడ్మినిస్ట్రేషన్ కింద పనిచేసిన నేపథ్యంలో, ఆయన ఎదుట ప్రభాకర్ రావును ఉంచి కీలక వివరాలు అడిగి తీసుకున్నారు. రెండోసారి నవీన్ చంద్‌ను పిలిచి ఆయన స్టేట్‌మెంట్‌ను రికార్డు చేశారు. అదేవిధంగా మాజీ ఐఏఎస్ అధికారి, అప్పటి చీఫ్ సెక్రటరీ సోమేశ్ కుమార్ (20192023 మధ్య సీఎస్‌గా పనిచేశారు)కు నోటీసులు ఇచ్చి విచారించారు. ఆయన స్టేట్‌మెంట్‌ను కూడా మరోసారి రికార్డు చేశారు. ఈ విచారణలు జూబ్లీ హిల్స్ పోలీస్ స్టేషన్‌లో జరిగాయి.

ఈ కేసు 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రతిపక్ష నాయకులు (ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి సహా), జడ్జీలు, వ్యాపారవేత్తలు, జర్నలిస్టుల ఫోన్లను అక్రమంగా ట్యాప్ చేసిన ఆరోపణలతో వెలుగులోకి వచ్చింది. ఎస్ఐబీ అధికారులు హార్డ్ డిస్కులు ధ్వంసం చేసినట్టు ఆరోపణలు ఉన్నాయి. ప్రధాన నిందితుడు ప్రభాకర్ రావు డిసెంబర్ 12, 2025న సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు లొంగిపోయారు. ఆయన పోలీస్ కస్టడీ డిసెంబర్ 25 వరకు పొడిగించారు. ఇటీవల హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ నేతృత్వంలో కొత్త 9 మంది సభ్యుల సిట్‌ను ఏర్పాటు చేశారు. ఈ బృందం కేసును త్వరగా పూర్తి చేసి అనుబంధ ఛార్జ్‌షీట్ (సప్లిమెంటరీ ఛార్జ్‌షీట్) దాఖలు చేయడానికి ప్రయత్నిస్తోంది. ఈ విచారణలతో కేసులో మరిన్ని ఉన్నతాధికారులు, రాజకీయ నాయకుల పేర్లు బయటపడే అవకాశం ఉందని సమాచారం. సిట్ మరిన్ని సీనియర్ అధికారులను పిలిచి విచారించే అవకాశం ఉంది. కేసు దర్యాప్తు మరింత వేగవంతమవుతోంది.

# విద్య, ప్రజారోగ్యమే ప్రజా ప్రభుత్వ ఎజెండా

- **డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**
- **విజయ మెడికల్ సెంటర్,న్యూ బర్గ్ ల ల్యాబ్స్ ఓపెనింగ్**

**సికింద్రాబాద్, డిసెంబర్ 22 (ప్రజా స్వరం) :**

ఆరోగ్యం, విద్య, ఉపాధి వంటి సామాన్య ప్రజల సమస్యల పరిష్కారమే కాంగ్రెస్‌ప్రజా ప్రభుత్వ ప్రధాన ఎజెండా అని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. తెలంగాణలో న్యూబర్గ్‌ఆధ్వర్యంలో ప్రారంభించిన విజయ మెడికల్ సెంటర్ డయాగ్నస్టిక్స్ సేవల విస్తరణలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన 10 పాథ్ ల్యాబ్లు, 25 కస్టమర్ కేర్ సెంటర్లను సోమవారం బేగంపేటలో ప్రారంభించారు.ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ, రెండో శ్రేణి నగరాలు, గ్రామీణ ప్రాంతాల్లో డయాగ్నస్టిక్‌సెంటర్లు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి అన్ని రకాల పరీక్షలు అందించాలని సూచించారు. ఇందుకు ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. డయాగ్నస్టిక్‌వ్యవస్థ సక్రమంగా పనిచేస్తే ప్రజలపై భారం తగ్గుతుందని, విఫలమైతే మొత్తం వ్యవస్థపై ప్రభావం పడుతుందని అన్నారు.ప్రజా ఆరోగ్యం మౌలిక అంశమని, ఆరోగ్యం లేకుండా గౌరవం, గౌరవం లేకుండా నిజమైన అభివృద్ధి సాధ్యం కాదని భట్టి వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌వెలుపల వరంగల్, కరీంనగర్, ఖమ్మం, నిజామాబాద్‌వంటి జిల్లాల్లో నాణ్యమైన డయాగ్నస్టిక్‌సదుపాయాలు అందుబాటులోకి వస్తే ప్రజలపై ఆర్థిక, మానసిక భారం తగ్గుతుందని పేర్కొన్నారు. ఆరోగ్య రంగంలో దూరం అనేది కేవలం కిలోమీటర్లలోనే కాకుండా ఆలస్యం, ఖర్చులు, ఆందోళన రూపంలో ఉంటుందన్నారు.వ్యాధిని చికిత్స చేయడమే కాకుండా ముందే గుర్తించే దిశగా ప్రభుత్వ విధానం ఉందని తెలిపారు. ఖచ్చితత్వం, నైతికత, సానుభూతితో తెలంగాణ ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు. ఆరోగ్య సంరక్షణను బలోపేతం చేసే ప్రతి ప్రయత్నానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి మద్దతు ఇస్తుందని భట్టి స్పష్టం చేశారు. కార్యక్రమంలో డాక్టర్‌కొప్పాక సూర్యనారాయణ, మ్యాక్స్‌విజన్‌సూపర్‌స్పెషాలిటీ ఐ హాస్పిటల్‌అధినేత డాక్టర్‌కాసు ప్రసాద్‌రెడ్డి, న్యూబర్గ్‌డయాగ్నస్టిక్స్‌సీఎండీ డాక్టర్‌జీఎస్‌కే వేలు పాల్గొన్నారు.




# గ్రామాల అభివృద్ధికి నిస్వార్థంగా కృషి చేయండి

## తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



**తాండూరు, డిసెంబర్ 22 (ప్రజా స్వరం):**

తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సోమ వారం తాండూరు నియోజకవర్గం లో వివిధ మండలాల్లో పర్యటించి నూతన సర్పంచ్ ల ప్రమాణ స్వీకారం కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పెద్దేముల్ మండలం కందనెల్లి గ్రామ సర్పంచ్ గా భూమే యాదమ్మ శ్రీనివాస్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు మరియు గాజీపూర్ గ్రామ సర్పంచ్ గా పట్లోళ్ళ హేమలత లాల్ రెడ్డి మరియు వార్డు సభ్యుల ప్రమాణస్వీకార మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని, శుభాకాంక్షలు తెలిపారు.



**గ్రామాలలో కొలువుదీరిన నూతన గ్రామ పంచాయతీ పాలకవర్గం...**

పెద్దేముల్ మండలం కందెనెల్లి, గాజీపూర్, తాండూర్ మండలం కరణ్ కోట్, గౌతపూర్, కోట్ పల్లి మండల కేంద్రం సర్పంచ్లుల ప్రమాణ స్వీకరణ కార్యక్రమంలో పాల్గొని నూతన గ్రామ పంచాయతీ పాలకవర్గంకు శుభాకాంక్షలు తాండూర్ శాసనసభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నేటి నుండి గ్రామ పంచాయతీ పగ్గాలు సర్పంచ్ చేతుల్లోకి, కథన రంగంలో కథానాయకులు మీరే. సర్పంచ్ అనేది పదవి కాదు,అది ఓ భాద్యత. నాయకుడిగా కాకుండా సేవకుడిగా ప్రజలకు అందుబాటులో ఉండాలి. గ్రామంలో ఎంతో మంది ఉన్న సర్పంచ్ గా అవకాశం ఒక్కరికి మాత్రమే వస్తుంది,వచ్చిన అవకాశం మీరు గ్రామ ప్రజల కోసం పని చేయాలి. దేశానికి పల్లెటూర్లు పట్టుకొమ్మలు అంటారు, దీన్నిబట్టే చూస్తే గ్రామపాలన ఎంత ముఖ్యమైనదో మనం అర్థం చేసుకోవాలి,ఇలాంటి గ్రామాల్లో సుపరిపాలన అందించే భాద్యత గ్రామ ప్రథమ పౌరుడిగా మీపై ఉంది . ప్రజల ఆశయాలకు, ఆలోచనలకు అనుగుణంగా పని చేయాలి. నేటి నుండి గ్రామ ప్రజలందరూ మీ కుటుంబ సభ్యులే. గ్రామంలో ఎవ్వరికి ఏ ఆపద వచ్చిన,కష్టం వచ్చిన అందరికి మొదటగా గుర్తుకు వచ్చేది గ్రామ సర్పంచ్ గా మీరే. గ్రామ సర్పంచ్ గా మీ వీధులు,భాద్యతలు ప్రతి సర్పంచ్ తప్పకుండ తెలుసుకోవాలి. గత ప్రభుత్వంలో సర్పంచ్లు చేసిన పనులకు బిల్లులు రాలేదు. గత రెండు సంవత్సరాల నుండి గ్రామాలల్లో పాలకవర్గం లేక పాలనకుంటూ పడట్టం వాస్తవం. ప్రజా ప్రభుత్వంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్లు అదృష్టవంతులు. గత రెండేళ్లుగా నిలిచిపోయిన ఆర్థిక సంఘం నిధులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం భారీ మొత్తంలో నిధులు నిధుల విడుదల చేయబోతుంది. సర్పంచ్ అభ్యర్థిగా మీరు ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ దశల వారిగా అమలు చేసేట్లు ప్రణాళికలు సిద్దం చేసుకోండి. గ్రామా అభివృద్ధికై ఓ సర్పంచ్ గా యువజన సంఘాలు,ఉద్యోగస్థులు,మేధవి వర్గంతో పాటు పలువురి సూచనలు తీసుకోవాలి. సర్పంచ్ గా మీ పనితనం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మరోసారి అధికారంలోకి రావడానికి పునాది కావాలి అని అన్నారు.










# జిల్లాలో మహిళల భద్రత మా ప్రథమ ప్రాధాన్యత





- **జిల్లా ఎస్పీ స్నేహ మెహరా**

**వికారాబాద్, డిసెంబర్ 22(ప్రజా స్వరం) :**

మహిళా పోలీస్ స్టేషన్ ఆధునీకరణ సిబ్బంది సౌకర్యార్థం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా, జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఉమెన్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమ వారం నూతన బోర్ వెల్ పనులను లాంఛనంగా ప్రారంభించారు. తెలంగాణ స్టేట్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ నుండి భవన మరమ్మతులు మరియు నిర్వహణ నిమిత్తం మంజూరైన నిధులతో ఈ పనులను చేపట్టినట్లు ఎస్పీ గారు ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, హౌసింగ్ కార్పొరేషన్ నుండి విడుదలైన నిధులను సద్వినియోగం చేసుకుంటూ ఉమెన్ పోలీస్ స్టేషన్ ను మరింతగా అభివృద్ధి చేయాలని, మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని స్టేషన్ ఇన్స్పెక్టర్ బి. సరోజా ను ఆదేశించారు. అనంతరం ఎస్పీ ఉమెన్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేయడం జరిగింది.పోలీస్ స్టేషన్ లోని పెండింగ్ ఫైల్స్,రికార్డ్స్ లను, స్టేషన్లోని రిసెప్షన్ కేంద్రం, బ్యారక్స్ మరియు రైటర్ రూమ్లను స్వయంగా పరిశీలించిన ఎస్పీ గారు,సలహాలు, సూచనలు చేయడం జరిగింది. కేసుల దర్యాప్తుపై ప్రత్యేక దృష్టి సారించిన ఎస్పీ , ప్రస్తుతం పెండింగ్లో ఉన్న కేసుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చూడాలని, కేసుల పరిష్కారంలో ఎట్టి పరిస్థితుల్లోనూ జాప్యం వహించకూడదని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఉమెన్ పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల అత్యంత సున్నితంగా మరియు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. "మహిళా భద్రత మా ప్రథమ ప్రాధాన్యత. ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహించకుండా, ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ విధులను నిర్వహించాలి" అని ఎస్పీ సిబ్బందికి సూచించారు. పోలీస్ స్టేషన్ వాతావరణం ఫిర్యాదుదారులకు భరోసా కల్పించేలన్నారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ బి.సరోజా , ఎస్ఐ లు అనిత, స్రవంతి, శ్వేత, రాణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి





- **జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**వికారాబాద్, డిసెంబర్ 22(ప్రజా స్వరం):**

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. సోమవారము సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 25 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ సుదీర్, ట్రైని కలెక్టర్ హర్ష్ చౌదరి, డి ఆర్ డి ఓ శ్రీనివాస్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. పెన్షన్, వ్యవసాయం, గృహనిర్మాణ శాఖ, భూ సమస్యలకు సంబంధించిన పిర్యాదులు వచ్చాయని, అట్టి ఫిర్యాదులను పెండింగ్ లో ఉంచ కుండా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లా లో ఉండే రైతులు వారి పొలానికి సంబందించి కావలసినంత యూరియా ను మొబైల్ యాప్ ద్వారా బుక్ చేసుకోవచ్చని, ఇట్టి విషయమై మండలాల్లో పి ఎస్ లు, జి పి ఓ లు, వ్యవసాయ విస్తరణ అధికారులు అందరు రైతులకు అవగాహనా కల్పించాలని సూచించారు. మీ కు ఎంత పొలం ఉంది, ఎంత యూరియా అవసరమవుతుంది, పట్టా దారు పాస్ పుస్తకం ద్వారాయాప్ లో బుక్ చేసుకోవచ్చన్నారు. వివిధ శాఖ ల సమన్వయం తో అవగాహనా కల్పించాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోడౌన్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్





**వికారాబాద్, డిసెంబర్ 22 (ప్రజా స్వరం) :**

జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డ్ లో గల ఎ ఎం సి గోడౌన్, తహసీల్దార్ కార్యాలయం లో ఉన్న ఈవియం గోడౌను ను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ లతో సోమవారం పరిశీలించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నిబంధనలకు అనుగుణంగా వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల ఆధ్వర్యం లో ఈవీఎం గోడౌన్ సీల్ ను తెరిపించారు. ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్ లు, ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈవీఎం గోడౌన్ వద్ద భద్రతా ఏర్పాట్లను తనిఖీ చేశారు. సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించిన కలెక్టర్, అవి నిరంతరం పనిచేసేలా చూడాలన్నారు. కొడంగల్ నియోజకవర్గానికి సంబంధించిన ఈవీఎంలను తహసీల్దార్ కార్యాలయం లో ఉన్న గౌడౌన్ కు తరలించడం జరుగుతుందని తెలిపారు. ఇ వి ఎం లు,బ్యాలెట్ యూనిట్లు, ఇతర సామాగ్రికి నష్టం వాటిల్ల కుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట ట్రైని కలెక్టర్ హర్ష్ చౌదరి, ఆర్ డి ఓ వాసు చంద్ర, తహసీల్దార్ లక్ష్మినారాయణ, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు నెమత్ అలీ,, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఉపాధి అవకాశాలపై సంఘాలకు అవగాహన






- **ఆగ్‌హబ్ – లైవ్లీహుడ్ బిజినెస్ ఇన్క్యుబేటర్ ఆధ్వర్యంలో ఎక్స్‌పోజర్ విజిట్**

**తాండూరు, డిసెంబర్ 22 (ప్రజా స్వరం) :**

గ్రామీణ మహిళల జీవనోపాధి అభివృద్ధి మరియు కమ్యూనిటీ ఆధారిత ఉపాధి కార్యక్రమాలను ప్రోత్సహించే లక్ష్యంతో వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గం పెద్దేముల్ మండలానికి చెందిన స్వయం సహాయక సంఘాల బలోపేతానికి ఆగ్‌హబ్ - లైవ్లీహుడ్ బిజినెస్ ఇన్క్యుబేటర్ ఆధ్వర్యంలో ఒక ఎక్స్‌పోజర్ విజిట్ నిర్వహించబడింది. ఈ పర్యటన ద్వారా సభ్యులకు ఆధునిక వ్యవసాయ సాంకేతికతలు, విలువ జోడింపు విధానాలు మరియు స్థానిక వనరుల ఆధారంగా ఆదాయ మార్గాలపై ప్రత్యక్ష అవగాహన లభించింది. ఈ కార్యక్రమంలో భాగంగా, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ సభ్యులు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం మద్దతుతో నడుస్తున్న ఆగ్‌హబ్ ఫౌండేషన్ ను సందర్శించారు. అక్కడ వారు డా. జి. వెంకటేశ్వర్లుతో పరస్పర చర్చలో పాల్గొన్నారు. ఆయన లకు అనుకూలమైన వివిధ ఆదాయ సృష్టి మార్గాలపై వివరించారు. ముఖ్యంగా వ్యవసాయ రంగంలో చోటు చేసుకుంటున్న ఆధునిక సాంకేతిక పురోగతులు ముఖ్యంగా డ్రోన్ సాంకేతికత గ్రామీణ మహిళలకు కొత్త ఉపాధి అవకాశాలను ఎలా సృష్టిస్తున్నాయో వివరించారు. అలాగే, కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన డ్రోన్ దీది పథకం గురించి వివరించారు. ఈ పథకం ద్వారా గ్రామీణ మహిళలకు డ్రోన్ ఆపరేషన్‌లో శిక్షణ ఇచ్చి, వ్యవసాయ సేవల ద్వారా ఆదాయం పొందేలా చేయడం లక్ష్యంగా ఉందని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఇతర పథకాలను వివరించడంతో పాటు, లిజ్జత్ పాపడ్ వంటి విజయవంతమైన కమ్యూనిటీ ఆధారిత సంస్థల ఉదాహరణలను ప్రస్తావిస్తూ మహిళలను ప్రోత్సహించారు. తదుపరి, సభ్యులు (నేచురల్ డై ప్రాసెసింగ్ అండ్ ఇన్నోవేషన్ సెంటర్)*ను సందర్శించారు. అక్కడి నిపుణుల ద్వారా సహజ రంగుల తయారీ విధానాలపై లోతైన అవగాహన పొందారు. పర్యావరణ హిత హోలీ రంగులు, సహజ గణేష్ విగ్రహ రంగులు, సహజ వస్త్ర రంగరణ (టెక్స్టైల్ డైయింగ్) వంటి ప్రక్రియలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఈ కార్యకలాపాలను ఇంటి నుంచే నిర్వహిస్తూ, కుటుంబ బాధ్యతలతో పాటు ఆదాయం పొందవచ్చని వివరించారు. అనంతరం, వారు మిల్లెట్ ప్రాసెసింగ్ ఇన్క్యుబేషన్ సెంటర్ను సందర్శించారు. అక్కడ ప్రదీపా సభ్యులతో మాట్లాడి, **మిల్లెట్ల కోత అనంతర నిర్వహణ మరియు విలువ జోడింపు ప్రాముఖ్యతను వివరించారు. ప్రాథమిక మిల్లెట్ ప్రాసెసింగ్‌ను ప్రత్యక్షంగా చూసిన మహిళలు, మిల్లెట్ కుకీలు, బిస్కెట్లు వంటి విలువ జోడించిన ఉత్పత్తులపై ప్రత్యేక ఆసక్తి చూపించారు. ఈ ఎక్స్‌పోజర్ విజిట్‌లో మరో ముఖ్య భాగంగా, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ భ్యులు న్యూట్రిహబ్, ఐకార్ - ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రీసెర్చ్ ను సందర్శించారు. అక్కడ వారు శ్రీ సాయి ప్రకాష్ మెడితో పరస్పర చర్చ జరిపారు. ఆయన విలువ జోడించిన ఉత్పత్తుల బ్రాండింగ్ మరియు రిటైల్ మార్కెటింగ్ మీద సమగ్ర అవగాహన కల్పించారు. మార్కెట్ అవసరాలు, వినియోగదారుల అభిరుచులు మరియు మిల్లెట్ ఆధారిత ఉత్పత్తుల పెరుగుతున్న డిమాండ్ గురించి వివరించారు. ముఖ్యంగా న్యూట్రిబార్లు, హెల్త్ మిక్స్‌లు వంటి ఉత్పత్తుల తయారీలో సభ్యులు అధిక ఆసక్తి కనబరిచారు. మొత్తంగా, ఈ ఎక్స్‌పోజర్ విజిట్ ద్వారా సభ్యులకు మిల్లెట్ ఆధారిత విలువ జోడింపు ఉత్పత్తులు, సహజ ఉత్పత్తులు మరియు డ్రోన్ సాంకేతికత వంటి ఆధునిక వ్యవసాయ పద్ధతులపై సమగ్ర అవగాహన లభించింది. గ్రామీణ మహిళలు స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయడానికి, స్థిరమైన ఆదాయ వనరులను ఏర్పాటు చేసుకునేందుకు ఈ కార్యక్రమం దోహదపడిందని నిర్వాహకులు తెలిపారు.


# జీవితానికి దిక్సూచి గణితం

**దౌల్తాబాద్/ కరీంనగర్ (ప్రజాస్వరం) :**



గణితం కేవలం అంకెలు, సూత్రాలు లేదా సమస్యల పరిష్కారానికి పరిమితమైన శాస్త్రం మాత్రమే కాదు. మానవ జీవనానికి దిశానిర్దేశం చేసే అత్యంత కీలకమైన విజ్ఞానశాఖ గణితం. మన రోజువారీ జీవితంలోని ప్రతి చిన్న పని వెనుక గణితమే దాగి ఉంటుంది. ఉదయం లేచినప్పటి నుంచి రాత్రి నిద్రపోయే వరకూ మనం చేసే ప్రతి చర్యలో సంఖ్యలు, కొలతలు, లెక్కలు భాగస్వాములే. విద్యార్థుల బుద్ధి వికాసానికి గణితం మూలాధారం. గణితం చదివే విద్యార్థుల్లో తార్కిక ఆలోచన, విశ్లేషణాత్మక దృష్టి, సమస్యలను ఎదుర్కొనే సామర్థ్యం పెరుగుతుంది. ఒక సమస్యను దశలవారీగా పరిష్కరించడం ద్వారా సహనం, ఆత్మవిశ్వాసం పెంపొందుతుంది. గణితం విద్యార్థులను క్రమశిక్షణతో ఆలోచించేలా చేసి నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుంది. విజ్ఞాన శాస్త్రం, సాంకేతికత, వైద్యం, ఇంజినీరింగ్, అంతరిక్ష పరిశోధన, కంప్యూటర్ సైన్స్ వంటి అన్ని ఆధునిక రంగాలకు గణితమే పునాది. కంప్యూటర్ ప్రోగ్రామింగ్, కృత్రిమ మేధ (AI), డేటా విశ్లేషణ వంటి ఆధునిక సాంకేతిక అభివృద్ధులు గణిత సూత్రాలపై ఆధారపడి ఉన్నాయి. గణితం లేకుండా ఆధునిక ప్రపంచాన్ని ఊహించుకోవడమే అసాధ్యం. వ్యాపారం, వాణిజ్యం, బ్యాంకింగ్, ఆర్థిక వ్యవస్థల్లో గణితం కీలక పాత్ర పోషిస్తుంది. లాభనష్టాల లెక్కలు, వడ్డీ గణనలు, బడ్జెట్ రూపకల్పన వంటి అంశాలు గణితంపై ఆధారపడే జరుగుతాయి. ఒక దేశ ఆర్థిక అభివృద్ధికి సరైన గణిత అవగాహన కలిగిన మానవ వనరులు ఎంతో అవసరం. గణితం మనలో సృజనాత్మకతను కూడా పెంపొందిస్తుంది. రామానుజన్ వంటి మహానుభావులు గణితాన్ని కళగా మార్చి ప్రపంచానికి అద్భుతాలను అందించారు. గణితంలోని అందం, సమన్వయం, క్రమబద్ధత విద్యార్థులను కొత్త ఆలోచనల వైపు నడిపిస్తుంది. అందుకే పాఠశాల స్థాయి నుంచే గణితాన్ని భయపడకుండా, ఆసక్తితో నేర్చుకునే వాతావరణాన్ని సృష్టించాలి. గణితాన్ని జీవన నైపుణ్యంగా భావించి, ప్రాయోగికంగా అన్వయించుకుంటే విద్యార్థులు భవిష్యత్తులో ఏ రంగంలోనైనా విజయాన్ని సాధించగలరు.








# కొత్తూరు సర్పంచ్‌గా ప్రమాణ స్వీకారం చేసిన సరితగోవర్ధన్

**గజ్వేల్/ములుగు డిసెంబర్ 22 ప్రజాస్వరం :**

ములుగు మండలం కొత్తూరు గ్రామ ప్రజలు నా మీద నమ్మకం తో నన్ను గెలిపించారు అలాగే నా గెలుపులో భాగస్వామ్యం ఐన గ్రామ ప్రజలకు ఏళ్ల వేళలా అందుబాటులో ఉండి గ్రామ సమస్యలు పరిష్కరించి ఇంకా గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తానని గ్రామ ప్రజలకు హామీ ఇస్తున్నని తెలిపారు. గ్రామ ప్రజల సమస్యలు తెలుసుకొని గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దే విధంగా పనిచేస్తానని సర్పంచ్ గడీల సరిత గోవర్ధన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రవీందర్,వార్డ్ మెంబర్లు రాంబాబు, మధు, రమాదేవి, వీరస్వామి, రాజమణి, రవీందర్, ప్రభాకర్, సావిత్రి, నరసింహా, రేణుక మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# డయల్ 100 కాల్స్ వచ్చిన వెంటనే స్పందించాలి

- **రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేయాలి**
- **ప్రజా భద్రత కోసం నిరంతర పెట్రోలింగ్ నిర్వహించాలి**
- **జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు**

**మెదక్ డిసెంబర్ 22 (ప్రజా స్వరం) :**






మెదక్ జిల్లా రేగోడ్ పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది పని తీరు, నిర్వహణ విధానాలను ఎస్పీ పరిశీలించారు. స్టేషన్ కు వచ్చే బాధితులకు న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని ప్రజల్లో కలిగించేలా అధికారులు, సిబ్బంది వ్యవహరించాలని సూచించారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించిన అనంతరం, పెండింగ్‌లో ఉన్న తీవ్రమైన నేరాల సీడీ ఫైల్స్, స్థిరాస్తి చోరీ కేసులు, వాటి ప్రస్తుత స్థితిగతులపై రికార్డులను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిధిలో తిరిగే అనుమానితుల పై పూర్తి సమాచారాన్ని సేకరించాలని, సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలకు భద్రతాభావం కలిగించేలా విసిబుల్ పోలీసింగ్, నిరంతర పెట్రోలింగ్ నిర్వహించాలని, బ్లూ కోట్స్, పెట్రో కార్లు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డయల్ 100 కాల్స్ వచ్చిన వెంటనే స్పందించి సంఘటన స్థలానికి చేరుకోవాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు క్రమం తప్పకుండా నిర్వహించాలని, ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా అవగాహన కల్పించాలని అన్నారు. సీసీ కెమెరాల పనితీరు పై ఎస్ఐ ను వివరాలను అడిగి తెలుసుకున్నారు. అవసరమైన ప్రాంతాల్లో కొత్త సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే పోలీస్ సిబ్బందికి ఏవైనా సమస్యలు ఉంటే ప్రతి శుక్రవారం తన దృష్టికి తీసుకురావచ్చని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా సిబ్బంది పిల్లల చదువుల గురించి తెలుసుకొని, ఉన్నత విద్యను అభ్యసిస్తున్న వారి పిల్లలను అభినందించారు. ఈ కార్యక్రమంలో అల్లాదుర్గ్ సీఐ రేణుక రెడ్డి, డీసీర్బీ ఇన్‌స్పెక్టర్ కృష్ణమూర్తి, ఎస్ఐ పోచయ్య తో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


# నేటి నుండి నట్టల నివారణ మందుల పంపిణీ

**వికారాబాద్, డిసెంబర్ 22 (ప్రజా స్వరం):**



వికారాబాద్ జిల్లాలోని 2 లక్షల గొర్రెలు మరియు 3 లక్షల మేకలు మొత్తం 5 లక్షల గొర్రెమేకలలో ఉచితంగా 100% సబ్సిడీ పై నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం ఈ నెల 22 నుండి 31 వరకు 10 రోజుల పాటూ ఉంటుందని జిల్లా పశు వైద్యాధికారి డా. సదానందం తెలియచేశారు. పశు వైద్య శాఖ సిబ్బంది మొత్తం 50 బృందాలుగా ఏర్పడి జిల్లాలోని ప్రతీ గ్రామం సందర్శిస్తూ ఉచిత నట్టల నివారణ మందులు తాగిస్తారు. కావున గొర్రెలు మేకల పెంపకం దారులు అందరూ తమ సమీప పశు వైద్య శాఖ సిబ్బందిని సంప్రదించి రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.






# కొలువుదీరిన నూతన పాలకవర్గం

**నార్సింగి, డిసెంబర్ 22 (ప్రజా స్వరం) :**



గ్రామ పంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు డిసెంబర్ 22 సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టాలన్న ప్రభుత్వ ఆదేశానుసారం మండల పరిధిలోని 9 గ్రామ పంచాయతీలలో ప్రజా ప్రతినిధులు ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో తమ బాధ్యతలను చేబట్టారు. పండగ వాతావరణంలో సాగిన ఈ కార్యక్రమాలలో మేజర్ గ్రామ పంచాయతీ అయిన నార్సింగిలో స్థానిక ఎంపీడీఓ ప్రీతీ రెడ్డి ఆధ్వర్యంలో, ఈఓ అంజి రెడ్డి సమక్షంలో సర్పంచ్ ఆకుల సుజాత మల్లేశ్ గౌడ్, ఉప సర్పంచ్ గా యెన్నం రాజేందర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. భీంరావుపల్లిలో కిష్ట జనార్ధన్, గరిజల మనోహర్, నర్సంపల్లిలో కొండాపురం భాగ్య లక్ష్మి, బొమ్మగారి ప్రభాకర్, పెద్ద తాండాలో నేనావత్ దుశాని, మాలోత్ మోహన్, శంభాపూర్ పార్య సంతోష్, వెంకోళ్ళ మహేష్, శంభాపూర్ తాండాలో నేనావత్ మహేందర్ సింగ్, పాల్య నరేష్, శేరిపల్లిలో బండారు సంతోష గొండస్వామి యాదవ్, చెప్యాల విజయ్ కుమార్, వల్లూరు పిప్పిరి వినోద్ కుమార్, మిర్దొడ్డి రేఖ, జప్తి శివునూరు లో కాబోజీ బాల నరసింహులు, గంగబోయిన రాములు సర్పంచ్ ఉప సర్పంచులు గా గ్రామ ప్రత్యేక అధికారులు, కార్యదర్శుల సమక్షం లో ప్రమాణం చేసి పదవీ బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ తమ పై నమ్మకం ఉంచి తమను గెలిపించిన ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీలకు అతీతంగా తమ పాలకవర్గం అంతా కలిసి కట్టుగా పని చేస్తూ గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేస్తామని, అందుకు అధికారులు, అన్ని వర్గాల ప్రజలు, నాయకులు తమ వంతు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం నూతన పాలకవర్గాలకు నాయకులు, ప్రజలు ఘనంగా సన్మానాలు చేశారు.








# గ్రామ అభివృద్ధే మా లక్ష్యం



- **సర్పంచ్ సంతోష గొండస్వామి యాదవ్**

**నార్సింగి, డిసెంబర్ 22 (ప్రజా స్వరం) :**




నార్సింగ్ మండలం శేరిపల్లి గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఉపసర్పంచ్ వార్డ్ సభ్యులు నేడు ప్రమాణ స్వీకారం చేసి పదవి బాధ్యతలు చేపట్టారు, గ్రామ పంచాయతీ లో గ్రామ పురోహితులు రాము పంతులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రత్యేక అధికారి నార్సింగ్ మండల పశు వైద్యాధికారి డాక్టర్ సుధాకర్ దేశ్ముఖ్ చేతుల మీదుగా కార్యదర్శి నాగరాజు సమక్షంలో సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. బాధ్యతలు చేపట్టిన పాలక వర్గాన్ని నాయకులు, సన్నిహితులు శాలువా పూల మాలలతో ఘనంగా సన్మానించారు. నార్సింగ్ జడ్పీటీసీ కృష్ణా రెడ్డి, మండలాధ్యక్షులు కుమ్మరి బాబు, సర్పంచ్, వార్డు సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం సర్పంచ్ సంతోష వార్డు సభ్యులు అరుణ్ యాదవ్ మాట్లాడుతూ అందరూ కలిసి గ్రామ అభివృద్ధి కోసం కృషి చేయాలని, పార్టీలను పక్కనపెట్టి అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం కావాలని, గ్రామానికి కావలసిన సంక్షేమ ఫలాలను తీసుకువచ్చి బడుగు బలహీనవర్గాలు పేదలకు న్యాయం చేకూరే లాగా చూస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంతోష గొండస్వామి యాదవ్, కార్యదర్శి నాగరాజు, ఉప సర్పంచ్ విజయ్ కుమార్, వార్డు సభ్యులు మల్లేశం, లక్ష్మి, నవీన్ కుమార్, అరుణ్ యాదవ్, మానస కుమార్, మానస నవీన్, శ్రీనివాస్, నవనీత వెంకటేశం, ఫీల్డ్ అసిస్టెంట్ రవి, వీఆర్ఏ మహేష్ వివిధ పార్టీల నాయకులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## క్షేత్రగిరి వెంకటేశ్వర స్వామి జాతరలో వస్తువులు పెట్టుకున్నందుకు వేలం పాట

**మేడ్చల్, (ప్రజాస్వరం):**



మేడ్చల్ జిల్లా ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధి ఘనపూర్ గ్రామంలో ఉన్న శ్రీ క్షేత్రగిరి వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు వచ్చేనెల 13నుండి 16వ తేదీ వరకు బ్రహ్మాండంగా కొనసాగనున్నాయి.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో కొబ్బరికాయలు,పూజా సామాగ్రి అమ్ముకునేందుకు,పార్కింగ్ వసూలు చేసుకున్నందుకు హక్కు కల్పించుటకు నెల 24వ తేదీన ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం నిర్వహించినట్లుగా ఆలయ కార్యనిర్వాహణ అధికారి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు.వచ్చేనెల జనవరి 1వ తేదీ నుండి డిసెంబర్ 31వ తేదీ వరకు ఈ నిబంధన అమల్లో ఉంటుందని వారు పేర్కొన్నారు.వేలంలో పాటలో పాల్గొనే పాటాదారులు కొబ్బరికాయలకు ధరావత్ రూ.20వేలు,పార్కింగ్ రూ.5వేలు ముందుగా చెల్లించి పాల్గొనాలని సూచించారు.

# కొత్త సర్పంచుల ప్రమాణ స్వీకారం





- **జిల్లాలో 492 పంచాయతీలో నూతన సర్పంచులు**

**మెదక్ డిసెంబర్ 22 (ప్రజా స్వరం) :**



మెదక్ జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలు పూర్తి అవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సోమవారం జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో కొత్త సర్పంచ్ల ప్రమాణస్వీకారం చేయడం జరిగింది. మెదక్ జిల్లా పరిధిలో 21 మండలల్లో 492 గ్రామపంచాయతీ లకు మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించడం జరిగింది. మొదటి విడత లో 6 మండలాలకు 160 గ్రామపంచాయతీ లకు జరగగా, రెండవ విడత లో 8 మండలాలకు 149 గ్రామపంచాయతీ లకు, మూడవ విడత లో 7 మండలాలకు 183 గ్రామపంచాయతీ లకు ఎన్నికలు నిర్వహించడం జరిగింది. ఇందులో స్త్రీలు 271187 మంది, పురుషులు 251532 మంది, ఇతరులు 08 మంది, మొత్తం 523327 ఓటర్లు ఉండగా, పోలింగ్ 89. 37% నమోదు కావడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మెదక్ జిల్లా 5 వ స్థానంలో నిలిచింది. ఈ తరుణంలో కొత్త సర్పంచుల ప్రమాణ స్వీకారం గ్రామ పంచాయతీ కార్యాలయంలోనే సోమవారం స్పెషల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ లకు ఉప సర్పంచ్, వార్డు సభ్యులు ఘనంగా సన్మానం చేశారు

## బయ్యారం పాలకవర్గాన్ని సన్మానించిన ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి



**గజ్వేల్ డిసెంబర్ 22 ప్రజాస్వరం :**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం బయ్యారం గ్రామపంచాయతీలో నూతనంగా ఎన్నికైనటువంటి సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్ల ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పాల్గొన్న గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ మద్దూరి మల్లారెడ్డి ,నూతన సర్పంచ్ పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజల సమస్యలు తెలుసుకొని గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో బయ్యారం గ్రామ సర్పంచ్ మైస కళ్యాణి ప్రశాంత్, ఉపసర్పంచ్ మైపాల్ రెడ్డి, వార్డ్ మెంబర్లు ప్రశాంత్ , ప్రవీణ్, స్వామి, సురేందర్ శారదా, ప్రియాంక గణేష్, భవాని, ఆరోగ్యమ్మ, మరియు బయ్యారం పెద్దలు పిసిసిఎస్ డైరెక్టర్ బాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి పెంటయ్య, పాపిరెడ్డి, దయానంద రెడ్డి, అనిల్ రెడ్డి, బాపురెడ్డి, కరుణాకర్ రెడ్డి, నరసింహారె,డ్డి స్పెషల్ ఆఫీసర్ సౌజన్య, ఆత్మ కమిటీ డైరెక్టర సయ్యద్ బాబా, సెక్రటరీ గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# సానుకూలంగా స్పందించిన తహసీల్దార్

- **ఏడి సర్వే నిర్వహించి రక్షణకు చర్యలు తీసుకుంటామని హామీ**
- **అధికారులు ఇకనైనా స్పందిస్తారా లేదా వేచి చూడాలి**

**నార్సింగి, డిసెంబర్ 22 (ప్రజా స్వరం) :**



కబ్జాకు గురవుతున్న బరెంకల కుంట ను కాపాడాలని బీజేపీ నాయకులు సోమవారం స్థానిక తహసీల్దార్ గ్రేస్ బాయి కి వినతి పత్రం సమపర్పించారు. అనంతరం బీజేపీ కిషన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు యెన్నం లింగా రెడ్డి, మండల అధ్యక్షుడు మీడియా తో మాట్లాడారు. నార్సింగి సర్వే నం. 624 లో 5.14 ఎకరాల బర్రెంకల కుంట భూమి అని, అది రెవెన్యూ రికార్డులలో కూడా ఉందని వార్తా పత్రికలలో ప్రచురితమైన వార్తా కథనాల ద్వారా తెలుసుకున్నామని అన్నారు. గతం లో ప్రచురితమైన వార్తా కథనాల పై స్పందించిన అప్పటి తహసీల్దార్ షేక్ కరీం స్పందించి సదరు భూమి పై ఇరిగేషన్ శాఖ వారితో పాటు సర్వే నిర్వహించి హద్దులను కూడా ఏర్పాటు చేశారని వార్తా కథనాల ద్వారా తెలిసిందని తెలిపారు. హద్దులు ఏర్పాటు చేసినా ఆ కుంటను కొందరు బడా నాయకుల అండతో మళ్ళీ కబ్జా చేస్తున్నట్లు తెలిసి తహసీల్దార్ గ్రేస్ బాయి కి ఆ భూమిని కబ్జా కోరుల నుంచి కాపాడాలని వినతిపత్రాన్ని అందజేశామని అన్నారు. ఈ వినతి పత్రం ప్రతులను తూప్రాన్ ఆర్డీఓ, అదనపు కలెక్టర్, కలెక్టర్, ప్రజా భవన్ కు కూడా పంపుతున్నట్లు తెలిపారు. తహసీల్దార్ సానుకూలంగా స్పందించారని ఏడి గారితో మళ్ళీ సర్వే నిర్వహించి, పై అధికారులకు నివేదిక పంపి బర్రెంకల కుంట రక్షణకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు మైలారం నరసింహులు, మాజీ వార్డు సభ్యుడు నరేష్, నాయకులు గురు పాదం, రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపిస్తా..




- **తుంకి ఖాల్సా సర్పంచ్ కొండగల్ల గణేష్**

**గజ్వేల్/ వర్గల్ డిసెంబర్ 22 ప్రజాస్వరం**

నా పైన నమ్మకంతో నన్ను అత్యధిక మెజారిటీ తో గెలిపించిన ప్రజలకు రుణపడి ఉంటానని, ప్రధమ పౌరుడిగా గ్రామపంచాయతీని అభివృద్ధి పథంలో నడిపిస్తానని తుంకి ఖాల్సా పంచాయతీ నూతన సర్పంచ్ గా ఎన్నికైన కొండగల్ల గణేష్ అన్నారు. సోమవారం ఆయన ప్రమాణ స్వీకారం చేసి పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొండగల్ల గణేష్ మాట్లాడుతూ గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో ఎంతో అభివృద్ధి చేసుందమని గుర్తు చేశారు.తన ఇంతటి విజయం సాధించే విధంగా తమలో ధైర్యం నింపిన గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి కీలక పాత్ర పోషించిన గ్రామ అక్కచెల్లెళ్ళకు,అన్న తమ్ముళ్లకు, నాకు ముందుండి ధైర్యాన్ని నింపిన యువతకు, గ్రామ పెద్దలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గంగమల్ల విజయలక్ష్మి, వార్డు మెంబర్స్,శ్రీరామ్ శ్రీకాంత్, మహేష్,నగరం నరసింహులు,గుడ్ల స్రవంతి,వంక కుమార్,కొండగల నర్సింగరావు,కుక్కల రజిత, గుండెమైన మహేష్,నర్సగల సహదేవ్,మైలారం సహదేవ్,జొన్నాడ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## లింగాయపల్లి తండాలో సేవాలాల్ వార్షికోత్సవ వేడుకలు





**దౌల్తాబాద్ డిసెంబర్ 22(ప్రజాస్వరం ) :**

దౌల్తాబాద్ మండలం లింగాయపల్లి తండాలో శ్రీ జగదాంబ, సంతు సేవాలాల్ వార్షికోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, బంజారా సమాజ ఆరాధ్య దైవం సంతు సేవాలాల్ బోధనలు నేటి తరానికి ఆదర్శప్రాయమని అన్నారు. సేవా భావం, సమానత్వం, ఐక్యతతో కూడిన జీవన విధానాన్ని ఆయన జీవితంతో చూపించారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందని, ముఖ్యంగా గిరిజన, బంజారా తండాల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పడాల రాములు, తిర్మమలాపూర్ గ్రామ సర్పంచ్ బండారు లాలు, ఆత్మ కమిటీ డైరెక్టర్ సూరంపల్లి ప్రవీణ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పడాల మల్లేశం,లలిత కృష్ణ, అన్నారెడ్డిగారి సంపత్ రెడ్డి,టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి గణేష్ పంచమి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పంచమి వినోద్, పంచమి రామస్వామి, గూగులోత్ రవి,మద్దెల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## కోనాపూర్‌లో చైన్ స్నాచింగ్.. దొంగ అరెస్ట్



**దౌల్తాబాద్, డిసెంబర్ 22(ప్రజాస్వరం) :**

దౌల్తాబాద్ మండలం కోనాపూర్ గ్రామంలో ఇటీవల చోటుచేసుకున్న చైన్ స్నాచింగ్ ఘటనకు సంబంధించి నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. చైన్ దొంగతనం చేసిన వ్యక్తిని దౌల్తాబాద్ పోలీసులు పట్టుకుని సోమవారం రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. కోనాపూర్ గ్రామానికి చెందిన చింతలపల్లి మహేష్ (కోనాయపల్లి) అనే వ్యక్తి లారీ డ్రైవర్‌గా పని చేస్తూ వచ్చే ఆదాయం సరిపోక, దొంగతనాలకు పాల్పడాలనే ఉద్దేశంతో యూట్యూబ్‌లో చైన్ స్నాచింగ్‌కు సంబంధించిన వీడియోలు చూసి ఈ నేరానికి పాల్పడ్డాడు. బాధితురాలి నుంచి చైన్ లాక్కొని పరారైన నిందితుడిని ప్రత్యేకంగా గాలించి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసు దర్యాప్తులో తోగుట సీఐ కె. లతీఫ్, దౌల్తాబాద్ ఎస్ఐ జి. అరుణ్ కుమార్‌తో పాటు పోలీసు సిబ్బంది కీలకంగా వ్యవహరించారు. నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచగా, సోమవారం రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు వెల్లడించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తుల సమాచారం వెంటనే పోలీసులకు అందించాలని అధికారులు సూచించారు.



## దౌల్తాబాద్‌లో కొలువుదీరిన సర్పంచ్ పాలకవర్గాలు


**దౌల్తాబాద్, డిసెంబర్ 22 (ప్రజాస్వరం):**

దౌల్తాబాద్ మండల పరిధిలోని గ్రామపంచాయతీలకు నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. మండలంలోని 27 గ్రామపంచాయతీలకు ప్రజల చేత ఎన్నుకోబడిన పాలకవర్గాలు అధికారికంగా కొలువుదీరాయి. ఈ సందర్భంగా హైమత్‌నగర్ గ్రామానికి చెందిన షేక్ అలీ, అప్పాయిపల్లి నుంచి పోసాని యాదగిరి, దీపాయంపల్లి నుంచి గజ్వేల్ దుర్గేష్, దొమ్మాట దేవిగారి అంజయ్య (ఎలియాస్ అంజి), ముచ్చమర్రి అనురాధ, గాజులపల్లి పంజా స్వామి, గొడుగుపల్లి మద్దెల వనజ స్వామి, ఉప్పల గ్రామానికి చెందిన గువ్వలేగి అల్లి శేఖర్ రెడ్డి, కోనయపల్లి మల్లమ్మల శ్రీనివాస్, కోనాపూర్ అందే రాజిరెడ్డి, లింగాయపల్లి గుగులోత్ లక్కా, మాచినపల్లి బొక్కల నాగరాజ్, మాష్టాపూర్ గంధం ముత్యాలు, ముబారస్‌పూర్ కానుగుల విజయ, ముత్యంపేట తోడంగి సునీత, పోసాన్ అబ్రమైన మల్లవ్వ, శేరుపల్లి బందారం పెరుమండ్ల నర్సింలు, సూరంపల్లి గంగాధారి స్వప్న, నర్సంపల్లి దుబాషి లక్ష్మి తదితరులు సర్పంచులుగా ప్రమాణస్వీకారం చేశారు. ప్రమాణ స్వీకార కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు భారత రాజ్యాంగానికి నిజమైన నమ్మకం, విధేయత కలిగి ఉండి, నేను స్వీకరించబోతున్న విధిని నిష్ఠతో, నమ్మకంగా నిర్వహిస్తానని, భగవంతుని పేరుతో ప్రమాణం చేస్తున్నాను అని ఘనంగా ప్రమాణస్వీకారం చేశారు. ఈ ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు నిర్వహించారు. ప్రమాణస్వీకారం అనంతరం ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తామని, గ్రామాభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ భవనాలు ప్రత్యేకంగా అలంకరించబడి పండుగ వాతావరణాన్ని సంతరించుకున్నాయి. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన పాలకవర్గాలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం ప్రశాంతంగా, క్రమబద్ధంగా ముగిసింది. అనంతరం ఆయా గ్రామాల ప్రధాన వీధులలో బాణాసంచారలు కాల్చి సంబరాలు నిర్వహించారు.





## ఘనంగా గాలి అనిల్ కుమార్ జన్మదిన వేడుకలు







**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

టీపీసీసీ ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని అమీన్‌పూర్ మహిమ మినిస్ట్రీలో పుట్టినరోజు వేడుకలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ, ప్రతీ ఏడాది చిన్నారులతో కలిసి తన పుట్టినరోజు వేడుకలను జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం అశోక్‌నగర్‌లోని అనిల్ కుమార్ ఆఫీస్ వద్ద ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకలకు పలువురు ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్‌కు పుష్పగుచ్ఛాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేకును కట్ చేసి అనిల్ కుమార్ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336,
EDITOR: PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999